
SRI GAYATRI AYURVEDIC MULTI SPECIALITY CENTRE
GIAYS Traditional Cure For Toughest Diseases
శ్రీ గాయత్రి ఆయుర్వేదిక్ మల్టీస్పెషాలిటీ సెంటర్
D.No. 58-15-124, Santhinagar, NAD 'x' Road, Visakhapatnam-530016. Ph : 9247011553
Email: srigayatriayurvedavskp@gmail.com



APTEL RNI NO: 62061/2015

# వార్తావళి

తెలుగు దినపత్రిక




వివాహ మరియు గృహ సంబంధమైన శుభ ముహూర్తములు మరియు పుట్టిన తేది, సమయం, పుట్టిన ప్రాంతం నక్షత్రములు బట్టి జాతకములు వ్రాయబడును
బులుసు వెంకట సుబ్రహ్మణ్యం
M.A. Astrology
#135/B,Sector-3, Ukkunagaram, Vizag-32
e*mail : bulusu333@gmail.com
Ph : 70320 34001, 85001 59006



విశాఖపట్నం : గురువారం 3 సెప్టెంబర్ 2020 ఎడిటర్ : బులుసు వెంకట సుబ్రహ్మణ్యం VAARTAVALI TELUGU DAILY పేజీలు : 8 రూ. 1.00 సంపుటి 5 సంచిక 197


## నాన్న నా ప్రతి అడుగులోనూ తోడుగా ఉన్నారు



**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 2 :** మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తన ప్రతి అడుగులోనూ తోడుగా ఉంటూ ముందుకు నడిపిస్తూనే ఉన్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.



బుధవారం వైఎస్సార్ 11వ వర్ధంతి సందర్భంగా ఆయన ట్విటర్ వేదికగా స్పందించారు. " నాన్న మన మధ్య నుంచి దూరమై నేటికి 11 ఏళ్లు. ఆ మహానేత శరీరానికి మరణం ఉంటుంది కానీ, ఆయన జ్ఞాపకాలకు, పథకాలకు ఎప్పుడూ మరణం ఉండదు. నా ప్రతి అడుగులోనూ నాన్న తోడుగా ఉంటూ ముందుకు నడిపిస్తూనే ఉన్నార"ని పేర్కొన్నారు.

అంతకు క్రితం ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద కుటుంబసభ్యులతో కలిసి ముఖ్యమంత్రి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ విజయమ్మ, వైఎస్ భారతి ఇతర కుటుంబసభ్యులతో పాటు టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, రవీంద్రనాథ్ రెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో సీఎం వైఎస్ జగన్ పాల్గొన్నారు.

**ఆంధ్రప్రదేశ్ చరిత్రలో రాజశేఖరరెడ్డి ఓ మైలురాయి**

వైఎస్ రాజశేఖరరెడ్డి గొప్ప నాయకుడిగా ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతారని డిప్యూటి సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. తండ్రి బాటలోనే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. ప్రజల సంక్షేమం దృష్ట్యా వైఎస్ జగన్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిపక్షాలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని ధర్మాన మండిపడ్డారు. వికేంద్రీకరణతో అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం వైఎస్ జగన్ శ్రమిస్తున్నారన్నారు. తండ్రి అడుగుజాడల్లో వైఎస్ జగన్ అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. భవిష్యత్తులో దేశ రాజకీయాల్లో కూడా వైఎస్ జగన్ కీలక పాత్ర పోషిస్తారని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు.

**వైఎస్సార్ ఆశయాలు ఎప్పటికీ పదిలం: మంత్రి బొత్స**

రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన గొప్ప నాయకుడు రాజశేఖరరెడ్డి.. అందుకే ఆయన ప్రజల మనసుల్లో నిలిచిపోయారని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. వైఎస్సార్ ఆశీస్సులతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ముందుకు సాగుతున్నారన్నారు. 'ఆంధ్రప్రదేశ్ పరిపాలన చరిత్రలో రాజశేఖర రెడ్డి ఒక మైలు రాయి. ఎల్లప్పుడూ పేదలకు ఎలా సహాయం చేయాలని ఆలోచించే గొప్ప మనసున్న వ్యక్తి రాజశేఖరరెడ్డి, జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటి గొప్ప పథకాలను ప్రవేశపెట్టారు. వైఎస్సార్ ఆశయాలను వైఎస్ జగన్ నాయకత్వంలో ముందుకు తీసుకెళ్తాం' అని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు.

**వైఎస్సార్ లేని లోటు తీర్చలేనిది**

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిలేని లోటు తీర్చలేనిదని, ఆయన ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారి గుండెల్లో గూడు కట్టుకున్నారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం వైఎస్సార్ 11వ వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ.." మహానేత మరణించి 11 ఏళ్లయింది. ప్రతి వ్యక్తి వైఎస్సార్‌ని తమ కుటుంబ సభ్యుడని భావించారు. విలువల కోసం కట్టుబడిన వ్యక్తి.. సంక్షేమం, అభివృద్ధితో రాష్ట్రాన్ని ముందుకు నడిపించారు. కోట్లాది మంది గుండెల్లో మహానేత స్థానం సంపాదించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి జీవితం అందరికీ ఒక స్ఫూర్తి. ఆయన స్ఫూర్తితో పుట్టిన పార్టీనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తాము. వైఎస్సార్‌ను ప్రజలు గుండెల్లో పెట్టుకున్నట్టే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కూడా గుండెల్లో పెట్టుకున్నారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాలతో వైఎస్సార్ సీపీని ముందుకు తీసుకెళ్తామ"న్నారు.





### పార్లమెంట్ సమావేశాల్లో

## ప్రశ్నోత్తరాలు రద్దు

**ఢిల్లీ:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు సెప్టెంబరు 14 నుంచి ప్రారంభం కానున్నాయి. పార్లమెంటు సమావేశాల నిర్వహణకు సంబంధించిన వివరాలను ఉభయ సభల సెక్రటరీ జనరల్స్ బులెటిన్ ద్వారా విడుదల చేశారు. కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో సభల నిర్వహణలో పలు మార్పులు చోటుచేసుకున్నాయి. లోక్‌సభ, రాజ్యసభలు వేర్వేరు సెషన్లలో సమావేశం కానున్నాయి.

**మారిన సమావేశ సమయాలు**

ఈ సారి సమావేశాల్లో ఉదయం రాజ్యసభ, మధ్యాహ్నం లోకసభ కార్యకలాపాలు కొనసాగుతాయి. అయితే.. తొలిరోజు మాత్రం లోకసభ సమావేశాలు ఉదయం 9గం.ల నుంచి మధ్యాహ్నం 1గం. వరకు ఆ తర్వాత అక్టోబర్ 1 వరకు మధ్యాహ్నం 3 నుంచి 7 వరకు జరుగనున్నాయి. కాగా, మొదటి రోజు రాజ్యసభ సమావేశాలు మధ్యాహ్నం 3 నుంచి 7 వరకు జరుగగా... ఆ తర్వాత అన్ని రోజులు ఉదయం 9గం.ల నుంచి మధ్యాహ్నం 1గం. వరకు కొనసాగుతాయని ప్రకటనలో వివరించారు. కాగా, ఈ మొత్తం సమావేశాల్లో ఇరుసభల్లో ప్రశ్నోత్తరాల సమయాన్ని రద్దు చేసినట్టు రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు.

**కరోనా ప్రత్యేక ఏర్పాట్లు**

ఈసారి పార్లమెంటు ఉభయ సభలు 18 రోజులు సమావేశం కానున్నాయి. కాగా, పార్లమెంటు పరిసరాలను కొవిడ్ సురక్షిత ప్రదేశంగా మార్చేందుకు అనుసరించాల్సిన విధానాల గురించి నియమావళిని రూపొందించారు. సమావేశాల ప్రారంభానికి కనీసం 72 గంటల ముందు సంబంధిత వ్యక్తులందరికీ కొవిడ్-19 నిర్ధారణ పరీక్షలను తప్పనిసరి చేశారు. ఈ నిబంధన ఎంపీలు, ఉభయ సభల సిబ్బంది, విలేకరులకు వర్తిస్తుందని వివరించారు. అంతేకాకుండా వేలాది మాస్కులు, గ్లౌజులు, వందలాది శానిటైజర్ సీసాలు, ఫేస్ షీల్డులు, టచ్-ఫ్రీ తలుపులు తదితర ఏర్పాట్లు చేసినట్టు అధికారులు వివరించారు. సామాజిక దూరం నిబంధనలకు అనుగుణంగా సభ్యుల సీట్ల అమరిక ఉంటుంది. 780 మంది సభ్యులు పాల్గొనున్న ఈ పార్లమెంటు సమావేశాల్లో.. ప్రతి సభ్యుడికీ డీఆర్‌డీఓ తయారుచేసిన ప్రత్యేక కరోనా కిట్లను అందజేస్తారు. సభలకు సంబంధించిన వివిధ పత్రాలు, కాగితాలు, ఫైళ్లనే కాకుండా సభ్యుల కార్లు, పాదరక్షలను కూడా శానిటైజ్ చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.


**పాఠకులకు విజ్ఞప్తి**

www.vaartavali.com వెబ్‌సైట్‌లో వార్తావళి దినపత్రిక ఇంటర్నెట్ పేపర్ వస్తుందని చెప్పడానికి వార్తావళి దినపత్రిక యాజమాన్యం తెలియపరుస్తున్నది. ఈ అవకాశాన్ని పాఠకులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరుతున్నాము.


## అంబులెన్స్‌కు దారి ఇచ్చిన సీఎం కాన్వాయ్

**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 2 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాహనశ్రేణి అంబులెన్స్‌కు దారి ఇచ్చింది. పులివెందుల నుంచి తిరిగివచ్చిన సీఎం జగన్.. గన్నవరం విమానాశ్రయం నుంచి తాడేపల్లి నివాసానికి బయల్దేరారు. ఈ క్రమంలో గూడవల్లి నిడమానూరు మధ్య ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని తరలిస్తున్న అంబులెన్స్‌కు దారి ఇచ్చి పెద్దమనసు చాటుకున్నారు. కాగా ఉయ్యూరు నుంచి గన్నవరం వైపు బైక్‌పై వెళ్తున్న చాపర్తిన శేఖర్ అనే వ్యక్తి ఉషా రామ ఇంజినీరింగ్ కాలేజీ సమీపంలో ప్రమాదానికి గురయ్యారు. బాధితుడిని నేషనల్ హైవే అంబులెన్స్ ద్వారా విజయవాడ ఈఎస్ఐ ఆస్పత్రికి తరలిస్తుండగా, దీనికి ముందు ఉన్న ముఖ్యమంత్రి కాన్వాయ్ పక్కకు తొలగి అంబులెన్స్‌కు దారి ఇచ్చింది.



## వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ మీటర్లు



**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 2 :** రాష్ట్రంలో మళ్లీ వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ మీటర్లు రానున్నాయి. మీటర్ రీడింగ్ ఆధారంగా ప్రభుత్వమే కరెంటు బిల్లులను విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది. రైతు ప్రమేయం లేకుండానే ఈ 'నగదు బదిలీ' జరిగిపోతుంది. వచ్చే ఏడాది నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ విధానం అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారు. ప్రయోగాత్మకంగా ఏదో ఒక జిల్లాలో డిసెంబరు నుంచి అమలుచేసి, ఫలితాలను పరిశీలించనున్నారు. ఇంధన శాఖ కార్యదర్శి నాగులపల్లి శ్రీకాంత్ పేరు మీద దీనిపై ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## శ్రీవారి సేవలో అచ్చెన్నాయుడు



**తిరుమల, వార్తావళి, సెప్టెంబర్ 2 :** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాజీ మంత్రి, టెక్కలి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు బుధవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న అచ్చెన్నకు తితిదే అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తెదేపా ప్రభుత్వ హయాంలో ఈఎస్ఐ మందుల కొనుగోళ్లకు సంబంధించిన ఆరోపణలపై జూన్ 12న అచ్చెన్నాయుడిని అనిశా అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఏసీబీ అదుపులో ఉన్నప్పుడు అచ్చెన్న ఆరోగ్యం సరిగా లేకపోవడంతో చికిత్స చేశారు. ఈ క్రమంలో అచ్చెన్న కరోనా బారిన పడ్డారు. అనంతరం ఐదు రోజుల క్రితం అచ్చెన్నకు హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

## సహకార శాఖను పూర్తిగా కంప్యూటరీకరణ చేసేందుకు చర్యలు తీసుకోవాలి : మంత్రి కన్నబాబు



**విజయవాడ, వార్తావళి, సెప్టెంబర్ 2 :** అప్కాబ్ భవన్‌లో సహకార, అప్కాబ్, డీసీసీబీ బ్యాంకుల పని తీరు పై వ్యవసాయ మరియు సహ కార శాఖ మంత్రి కురసాల కన్నబాబు సమిక్ష బుధవారం భవన్‌లో నిర్వహించారు. ఈ సమీక్షలో పాల్గొన్న సహకార శాఖ కమీషనర్ వాణీ మొహన్ ,అప్కాబ్ ఎండి శ్రీనాథ రెడ్డి,ఇతర ఉన్నతాధికారులు. సహకార సంఘాలకు పూర్తిగా బలం చేకూర్చేలా, నిధుల దుర్వినియోగానికి తావు లేకుండా నిరంతర ఆడిట్ విధానాన్ని అనుసరించాలని మంత్రి చెప్పారు. అభియోగాలు, ఆరోపణలు నిరోపణ అయితే వెంటనే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 1995 ఇతర సహకర చట్టాలను అందులో వున్న కొన్ని అంశాలను అధ్యయనం చేసి సవరణల కోసం ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని మంత్రి కన్నబాబు అదేశించారు. సహకార శాఖ సిబ్బందికి వున్న ప్రతిభ, ప్రత్యేక నైపుణ్యత మరవ్వరికి లేవని, అందుబాటులో వున్న మానవ వనరులని తగిన విధంగా వినియోగించాలని మంత్రి సూచించారు.

### తహశీల్దార్ కార్యాలయాల్లో

## ఏసీబీ సోదాలు



**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 2 :** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో తహశీల్దార్ కార్యాలయాలే లక్ష్యంగా అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) ఆకస్మిక తనిఖీలు చేప్టటింది. కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నం తహశీల్దార్ కార్యాలయంలో సోదాలు చేసిన అధికారులు.. తహశీల్దార్ చంద్రశేఖర్ కారులో రూ.రెండు లక్షలు, డిప్యూటీ తహశీల్దార్ కారులో రూ.లక్ష స్వాధీనం చేసుకున్నారు. సిబ్బందిని అదుపులోకి తీసుకొని విచారించారు. అదేవిధంగా అనంతపురం జిల్లా కూడేరు తహశీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. పలు దస్త్రాలను క్షుణ్నంగా పరిశీలించి భూ రికార్డులకు సంబంధించి కంప్యూటర్ ఆపరేటర్‌ను ప్రశ్నించారు. విశాఖ జిల్లా కశింకోట, విజయనగరం జిల్లా బలిజిపేట, శ్రీకాకుళం జిల్లా సంతకవిటి, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు రెవెన్యూ కార్యాయాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. మరోవైపు పలువురు రైతుల ఫిర్యాదు మేరకు గుంటూరు జిల్లా రాజుపాలెం తహశీల్దార్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు.


**విలేకరులు కావలెను**

'వార్తావళి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు పశ్చిమగోదావరి, అనంతపురం, విశాఖ పశ్చిమం, తూర్పు, పాడేరు, అరకు ప్రాంతాల్లో నియోజకవర్గాల వారీగా జిల్లా ఇన్‌చార్జ్‌లుగా కమీషన్ పద్ధతిలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను. ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

7032034001, 8500159006



త్వరలో 'వార్తావళి' తెలుగు దినపత్రిక యూ ట్యూబ్ చానల్ ప్రారంభమవుతుంది.

ఏపిలో వివిధ జిల్లాల్లో, నియోజకవర్గాల వారీగా విలేకరులు కావలెను.

యూ ట్యూబ్ చానల్‌లో పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను.

bulusu555@gmail.com

మెయిల్‌కి తమ బయోడాటా పంపించగలరు.

YouTube

# 24గంటల్లో 78వేల కేసులు, 1045 మంది మృతి!

## భారత్‌లో 66వేలు దాటిన కరోనా మరణాలు

## దేశంలో 37లక్షల కేసుల్లో 29లక్షల మంది రికవరీ



**ఢిల్లీ:** భారత్‌లో గతకొన్నిరోజులుగా నిత్యం 70వేలకు పైగా కరోనా పాజిటివ్ కేసులు బయటపడుతున్నాయి. గడిచిన 24గంటల్లో మరో 78,357 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఒకేరోజు వ్యవధిలో 78వేల కేసులు బయటపడటం ఇది నాలుగోసారి. దీంతో బుధవారంనాటికి దేశంలో కరోనా కేసుల సంఖ్య 37లక్షల 69వేలకు చేరింది. వీరిలో ఇప్పటికే 29లక్షల మంది కోలుకోగా మరో 8లక్షల క్రియాశీల కేసులు ఉన్నాయి. నిన్న మరో 62వేల మంది బాధితులు వైరస్ నుంచి కోలుకున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో కరోనా బాధితుల రికవరీ రేటు 77శాతానికి చేరింది. వరుసగా మూడురోజుల తర్వాత మరణాల సంఖ్య ఒక్కసారిగా పెరిగింది. నిన్న ఒక్కరోజే దేశవ్యాప్తంగా 1045 మంది కరోనా రోగులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో బుధవారం నాటికి దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 66,333కు చేరినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ తెలిపింది. ప్రస్తుతం భారత్‌లో కరోనా మరణాల రేటు 1.7శాతంగా ఉంది.

# అందరికీ కరెంటు బిల్లు మాఫీ



**న్యూఢిల్లీ:** లాక్‌డౌన్ పుణ్యమాని అందరూ ఇళ్లలోనే ఉండటంతో కరెంటు బిల్లులు తడిసి మోపెడవుతున్నాయి. వాటిని కట్టలేక చాలామంది తల ప్రాణం తోకకొస్తుంది. సాధారణ ప్రజల నుంచి సెలబ్రిటీల వరకు అందరికీ కరెంటు బిల్లులు షాకిస్తున్నాయి. ఇలాంటి సమయంలో ఇక నుంచి కరెంటు బిల్లులు కట్టాల్సిన అవసరం లేదంటూ ఓ వార్త తెగ చక్కర్లు కొడుతోంది. కేంద్ర ప్రభుత్వం "విద్యుత్ బిల్లు మాఫీ 2020" స్కీమ్ తెచ్చిందని.. ఆ పథకం ప్రకారం దేశంలోని ప్రతి ఒక్కరూ విద్యుత్ బిల్లు కట్టాల్సిన పని లేదన్నది సదరు వార్త సారాంశం.ఇది సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి వస్తుందంటూ ఓ యూట్యూబ్ వీడియోను కూడా జోడించి చాటింపు చేస్తున్నారు. ఇది నిజమని నమ్మిన కొందరు జనాలు శుభవార్త అంటూ దీన్ని ఇతరులకు కూడా షేర్ చేస్తున్నారు. అయితే ఇది పూర్తిగా అబద్ధమేనని కేంద్ర దర్యాప్తు సంస్థ విభాగం పీఐబీ(ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో) తేల్చి చెప్పింది. అసలు కేంద్రం అలాంటి పథకాన్నే తీసుకురాలేదని స్పష్టం చేసింది. కాబట్టి ఎవరూ ఈ తప్పుడు వార్తను నమ్మవద్దని సూచించింది.

# భారీ ఎత్తున సైనిక బలగాలు, యుద్ధ ట్యాంకుల మోహరింపు



**న్యూఢిల్లీ:** సరిహద్దుల్లో తరచుగా కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న చైనా ఆర్మీకి భారత సైన్యం దీటుగా జవాబిస్తోంది. తూర్పు లదాఖ్‌లో దూకుడుగా ముందుకు సాగుతున్న జవాన్లు... ప్యాంగ్యాంగ్ సో సరస్సు దక్షిణ భాగాన కీలక శిఖరాలను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న డ్రాగన్ సైనికులకు సరైన సమాధానం ఇవ్వాలని కేంద్రం నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చిన నేపథ్యంలో భారత ఆర్మీ ఈ మేరకు ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో వాస్తవాధీన రేఖ వెంబడి ఇరు దేశాలు భారీ ఎత్తున సైనిక బలగాలు, యుద్ధ ట్యాంకులను మోహరించాయి. దీంతో భారత్- చైనా సరిహద్దుల్లో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాగా ప్యాంగ్యాంగ్ సరస్సు వద్ద యథాతథ స్థితిని కొనసాగించాలన్న ఒప్పందానికి తూట్లు పొడుస్తూ చైనా మిలిటరీ సోమవారం దుస్సాహసానికి దిగిన విషయం తెలిసిందే. ఇందుకు దీటుగా బదులిచ్చిన భారత సైన్యం.. డ్రాగన్ సైనికుల కుయుక్తులను తిప్పికొట్టింది. ఈ క్రమంలో ఇరు దేశాలు మరో దఫా సైనిక చర్చలు చేపట్టాయి. సరిహద్దులో భారత్ వైపున్న చుషుల్‌లో మంగళవారం ఉదయం 10 గంటలకు బ్రిగేడ్ కమాండర్ స్థాయి అధికారులు చర్చలు ప్రారంభించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

# వ్యాక్సిన్ అభివృద్ధిలో మా దారి మాదే!

## ప్రపంచంతో సంబంధం లేదంటున్న అమెరికా



**వాషింగ్టన్:** ప్రపంచమంతా కరోనా మహమ్మారి మెడలు వంచే టీకా కోసం ఆశగా ఎదురుచూస్తున్న తరుణంలో అగ్రరాజ్యం అమెరికా ఓ కీలక ప్రకటన చేసింది. వ్యాక్సిన్ అభివృద్ధి, దాని పంపిణీ విషయంలో పరస్పరం సహకరించుకునేందుకు ఏర్పడ్డ ప్రపంచ దేశాల కూటమితో తాము కలిసి నడవబోమని తెలిపింది. తద్వారా ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) వంటి సంస్థల నిబంధనలతో తమని తాము నిర్బంధించుకోదలచుకోలేదని వ్యాఖ్యానించింది. కరోనా వైరస్ వ్యాప్తికి చైనా సహా డబ్ల్యూహెచ్‌వో కూడా కారణమైందని ఆరోపిస్తూ సంస్థ సభ్యదేశాల నుంచి అమెరికా ఇప్పటికే వైదొలిగిన విషయం తెలిసిందే.వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చిన తర్వాత సరిపడా డోసులు లభించేలా కొన్ని దేశాలు ముందుగానే జాగ్రత్తపడుతున్నాయి. ఈ క్రమంలో తయారీ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయి. మరికొన్ని దేశాలు ఇతర దేశాలతో కలిసి పనిచేస్తున్నాయి. టీకా అభివృద్ధి, దాని పంపిణీ కోసం పరస్పరం సహకరించుకునేందుకు సిద్ధపడుతున్నాయి. అందులో భాగంగా డబ్ల్యూహెచ్‌వో ఆధ్వర్యంలో 150 దేశాలు కొవాక్స్ పేరిట కూటమిగా ఏర్పడ్డాయి. వివిధ దశల్లో ఉన్న పలు కరోనా వ్యాక్సిన్లను అందిపుచ్చుకుని పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. తద్వారా ఏ వ్యాక్సిన్ సమర్థంగా పనిచేస్తే దాన్నుంచి వీలైనంత త్వరగా లబ్ధి పొందేందుకు కృషి చేస్తున్నాయి. అయితే, కొన్ని దేశాలు ఒంటరిగా చేసుకుంటున్న ఒప్పందాల్ని కూడా డబ్ల్యూహెచ్‌వో ప్రోత్సహిస్తోంది. కూటమిగా విఫలమైనా.. వ్యక్తిగతంగా చేసుకున్న ఒప్పందాలతో అందిన వ్యాక్సిన్ డోసులు ఉపయోగపడొచ్చునని తెలిపింది. ట్రంప్ పాలకవర్గం నిర్ణయంపై అమెరికాలోనూ విమర్శలు వినిపిస్తున్నాయి. మహమ్మారిని ఓడించాలన్న లక్ష్యాన్ని ఇది నీరగార్చే ప్రమాదం ఉందని డెమోక్రాటిక్ పార్టీకి చెందిన చట్టసభ సభ్యుడు అమీ బెరా విచారం వ్యక్తం చేశారు. కొవాక్స్‌లో చేరడం వల్ల ప్రజలకు కరోనా వ్యాక్సిన్‌ను అందించే భరోసా ఏర్పడుతుందని తెలిపారు. ఈ విషయంలో ఒంటెద్దు పోకడ వైఖరి అవలంబించడం వల్ల వ్యాక్సిన్ అందే అవకాశమే లేకుండా పోవచ్చునని అభిప్రాయపడ్డారు. దీని వల్ల అమెరికా ప్రజల ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమర్థమైన వ్యాక్సిన్‌కు అమెరికావాసులను దూరం చేసిన వారవుతారని ట్రంప్ పాలకవర్గాన్ని హెచ్చరించారు. ప్రపంచవ్యాప్తంగా కరోనాను నయం చేసే వ్యాక్సిన్ అభివృద్ధికి వివిధ దేశాలు విశేష కృషి చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఆస్ట్రాజెనెకా, ఫైజర్, మోడెర్నా వంటి సంస్థలు అభివృద్ధి చేసిన వ్యాక్సిన్లు మూడో దశ క్లినికల్ ట్రయల్స్‌కు చేరుకున్నాయి. ఇవి ఈ సంవత్సరాంతం లేదా 2021 జనవరి చివరినాటికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# ఒకే కుటుంబంలో 32మందికి సోకిన కరోనా



**బాందా (యూపీ):** భారత్‌లో కరోనా వైరస్ శరవేగంగా వ్యాప్తి చెందుతోంది. గత కొన్ని రోజులుగా 70వేలకు పైగా కేసులు నమోదవుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా యూపీలోని బాందాలో ఒకే కుటుంబంలో 32 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ కావడం స్థానికంగా కలకలం రేపింది. బాందా పట్టణంలోని సోమవారం సాయంత్రం 44 కొత్త కేసులు రాగా.. వీరిలో 32 మంది పుతాకౌన్ ప్రాంతంలో నివసించే ఒకే కుటుంబానికి చెందినవారు ఉన్నట్లు ముఖ్య వైద్య అధికారి ఎన్‌డీ శర్మ వెల్లడించారు. బాందా జిల్లాలో ఇప్పటివరకు 807 పాజిటివ్ కేసులు నమోదు కాగా.. ఎనిమిది మంది మరణించారు. మొత్తం బాధితుల్లో 439 మంది కోలుకొని డిశ్చార్జి కాగా.. ప్రస్తుతం 360 యాక్టివ్ కేసులు ఉన్నాయి. మరోవైపు, దేశంలో కరోనా ప్రభావం అధికంగా ఉన్న రాష్ట్రాల జాబితాలో 2,30,414 కేసులతో యూపీ ఐదో స్థానంలో ఉంది. ఇప్పటివరకు నమోదైన మొత్తం కేసుల్లో 1,72,140 మంది కోలుకొని డిశ్చార్జి అవ్వగా.. 3486 మంది ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రంలో ప్రస్తుతం 54,788 యాక్టివ్ కేసులు ఉన్నాయి. యూపీలో రికవరీ రేటు 75శాతంగా ఉండగా.. మరణాల రేటు 1.5శాతంగా ఉన్నట్టు కేంద్ర ఆరోగ్యశాఖ తెలిపింది.

# సాయుధ ఘర్షణకు తావివ్వకుండానే చైనా కుట్రలు!



**వాషింగ్టన్:** చైనా దురాక్రమణపూరిత వైఖరిని అగ్రరాజ్యం అమెరికా మరోసారి ఎండగట్టింది. పొరుగుదేశాలైన భారత్, భూటాన్‌తో పాటు దక్షిణ, తూర్పు చైనా సముద్రంలో కావాలనే వివాదాలు సృష్టిస్తోందని స్పష్టం చేస్తోంది. ఆయా ప్రాంతాల్లో ప్రాదేశిక భూభాగాలు, సముద్ర జలాల్లో ఆధిపత్యం కోసం ఏకపక్ష, బలవంతపు వ్యూహాల్ని అమలుచేస్తోందని తేల్చి చెప్పింది. చైనాపై కాంగ్రెస్‌కు అందించిన వార్షిక నివేదికలో పెంటగాన్ ఈ విషయాల్ని కుండబద్దలు కొట్టింది. సాయుధ ఘర్షణకు తావివ్వకుండా.. బలవంతపు వ్యూహాల్ని అమలుచేస్తూ బెదిరింపులకు గురిచేసేందుకు కుట్రలు పన్నుతోందని పెంటగాన్ స్పష్టం చేసింది. భారత్, భూటాన్‌తో జరుగుతున్న సరిహద్దు ఘర్షణలే అందుకు నిదర్శనమని తెలిపింది. తైవాన్ సరిహద్దుల్లోనూ చైనా గస్తీని పెంచిందని వెల్లడించింది. మరికొన్ని దేశాల్ని తమ ప్రయోజనాల కోసం వాడుకునేందుకు ఆర్థిక వనరుల్ని ఎరగా వేస్తోందని పరోక్షంగా పాకిస్థాన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించింది. భారీ స్థాయిలో చమురు, సహజ వాయు నిక్షేపాలున్న సముద్ర ప్రాంతాలపై తాజాగా కన్నేసిందని తెలిపింది. ఈ క్రమంలో అనేక దేశాలతో వివాదాలు కొనితెచ్చుకుంటోందని స్పష్టం చేసింది. భారత్-చైనా సరిహద్దు వివాదాల్ని పెంటగాన్ తన నివేదికలో ప్రముఖంగా ప్రస్తావించింది. 2017లో జరిగిన డోక్లాం ఘర్షణ తర్వాత వివాదాలు మరింత ముదరకుండా ఇరు వర్గాలు సంయమనం పాటించాయని గుర్తుచేసింది. అరుణాచల్ ప్రదేశ్‌లో వివాదాస్పదంగా మారిన ఓ ప్రాంతంపై సంయుక్తంగా గస్తీ నిర్వహించాలన్న ఒప్పందం శాంతి స్థాపన దిశగా భరోసా కల్పించిందని అభిప్రాయపడింది. ఇరు దేశాల మధ్య తరచూ చర్చలు కొనసాగుతున్నాయని తెలిపింది. ఉభయ దేశాలు సరిహద్దుల్లో నిర్మాణాలు, గస్తీలు కొనసాగిస్తున్నప్పటికీ.. ఘర్షణలు తలెత్తకుండా జాగ్రత్తపడ్డాయని తెలిపింది. లద్దాఖ్‌లో నెలకొన్న తాజా సరిహద్దు వివాదాన్ని మాత్రం నివేదికలో ప్రస్తావించలేదు.

# ఎన్డీయేలో చేరనున్న జితన్ రామ్ మాంఝీ



**పట్నా:** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బిహార్ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. హిందుస్తానీ అవామ్ మోర్చా(హెచ్‌ఏఎమ్) చీఫ్, మాజీ ముఖ్యమంత్రి జితన్ రామ్ మాంఝీ అధికార ఎన్డీయే కూటమితో జట్టుకట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు 9 స్థానాల్లో పోటీచేసేందుకు వీలుగా ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం. ఎన్డీయేలో భాగమైన జేడీయూ కోటా కింద 9 సీట్లు హెచ్‌ఏఎమ్‌కు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన గురువారం విడుదల చేయనున్నట్లు హెచ్‌ఏఎమ్ అధికార ప్రతినిధి దానిశ్ రిజ్వాన్ తెలిపారు. అయితే తాము జేడీయూ తరఫున ఎన్నికల బరిలో నిలుస్తామే తప్ప ఆ పార్టీలో హెచ్‌ఏఎమ్‌ను విలీనం చేయడం లేదని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతామన్నారు. అదే విధంగా ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించేందుకు ప్రధాని మోదీ అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు నితీశ్‌జీ తీసుకుంటున్న చర్యలు తమను ఆకర్షించాయని రిజ్వాన్ చెప్పుకొచ్చారు. అలాంటప్పుడు సీట్ల కేటాయింపు విషయం పెద్ద సమస్యేమీ కాదని, ఎన్డీయేలో భాగస్వామ్యం కావడం ముఖ్యమన్నారు. కాగా ప్రతిపక్ష ఆర్జేడీ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్ కూటమి నుంచి వైదొలిగిన దాదాపు నెల రోజుల తర్వాత జితన్ రామ్ మాంఝీ ఈ మేరకు నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఇక 2015లో జేడీయూను వీడిన జితన్ రామ్ సొంతంగా హిందూస్తాన్ అవామ్ మోర్చా పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్రీయ జనతాదళ్, కాంగ్రెస్ పార్టీ కూటమిలో చేరిన ఆయన ఆగష్టులో మహాఘట్‌బంధన్‌కు గుడ్ బై చెప్పారు. మళ్లీ ఎన్డీయే కూటమిలో చేరుతుండటంతో.. 'ఘర్ వాపసీ'కి రంగం సిద్ధమైందని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ఇక గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీకి ఘోర పరాభవం ఎదురైన సంగతి తెలిసిందే. కాగా బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ భాగస్వామ్య పక్షాలైన బీజేపీ, జేడీయూ(జనతాదళ్, ఐక్య), ఎల్‌జేపీ(లోక్‌జనశక్తి పార్టీ)లు ఐక్యంగానే బరిలోకి దిగుతాయని, ముఖ్యమంత్రి నితీశ్ కుమారే సీఎం అభ్యర్థి అని బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా ఇది వరకే స్పష్టం చేసిన విషయం తెలిసిందే. బిహార్‌లో కూడా ప్రతిపక్షం నిర్వీర్యమైందనీ, తామే మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# సినీ సెలబ్రిటీల గుట్టు బయటపెట్టిన అనికా!




**బెంగళూరు :** గుట్టుచప్పుడు కాకుండా స్మగ్లర్ల నుంచి మత్తు పదార్థాలను కొనుగోలు చేస్తున్న శాండల్‌వుడ్‌కు చెందిన నటులు, సంగీత కళాకారుల పేర్లను డ్రగ్స్ డీలర్ అనికా ఎన్‌సిబీ అధికారులకు వెల్లడించినట్లు తెలిసింది. డ్రగ్స్‌కు కోడ్ పేర్లను పెట్టి తాను సరఫరా చేస్తున్నట్లు ఆమె తెలిపారు. తన నుంచి ఏయే నటీ నటులు డ్రగ్స్‌ను కొనేదీ వివరించారు. సుమారు 30 మంది వరకు సినిమా రంగానికి చెందిన వ్యక్తుల పేర్లను ఎన్‌సీబీ అధికారులకు వెల్లడించినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి సాక్ష్యాధారాలను సేకరించిన ఎన్‌సీబీ అధికారులు వారికి నోటీసులను అందించాలని నిర్ణయించారు. నిందితురాలు పేరు అనికా అయితే అనికా డి, బిమని అనే రెండు మూడు పేర్లను పెట్టుకొని బెంగళూరులో మత్తు దందాను నడపుతున్నట్లు విచారణలో బయట పడింది. సోషల్ మీడియాలో బిమని అనే పేరుతో చలామణి అయ్యేది. ఆమె తమిళనాడు సేలంకు చెందినవారు కాగా ఆమెకు ఒక చెల్లి, ఒక తమ్ముడు ఉన్నాడు. తమిళనాడులో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సును మధ్యలో వదిలేసింది. ఉద్యోగం కోసం బెంగళూరుకు వచ్చింది. ఉద్యోగం దొరక్క, డ్రగ్స్ వ్యాపారంలోకి దిగినట్లు విచారణలో వివరించింది. ముంబై డ్రగ్స్ డీలర్లు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఆమె ఇంటిపై దాడి చేసి పెద్దమొత్తంలో మత్తుపదార్థాలను స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టినప్పుడు సినిమా రంగ ప్రముఖుల బండారం బయటపడింది.

# ప్రణబ్ కృషితో అంతర్జాతీయ శక్తిగా భారత్



**వాషింగ్టన్:** భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మృతిపట్ల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రణబ్‌ను గొప్ప నేతగా అభివర్ణించిన ఆయన కుటుంబ సభ్యులకు, దేశ ప్రజలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. విదేశాంగ మంత్రి మైక్ పాంపియో సైతం ప్రణబ్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారత్‌ను అంతర్జాతీయ శక్తిగా నిలపడంలో ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు. దాదాపు అర్ధశతాబ్దం పాటు పార్లమెంటేరియన్‌గా, మంత్రిగా, రాష్ట్రపతిగా ప్రజల కోసం పనిచేయడం గొప్ప విషయమంటూ ప్రణబ్ సేవల్ని గుర్తుచేశారు. ఆయన దార్శనికత వల్ల భారత్-అమెరికా మధ్య బలమైన సంబంధాలు ఏర్పడ్డాయని తెలిపారు. ఆయన విదేశాంగ మంత్రిగా, రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు కుదిరిన పౌర అణు ఒప్పందం సహా ఇతర కీలక ఒప్పందాల వల్ల భారత్ రక్షణపరంగా బలంగా తయారైందని వివరించారు. దిల్లీలోని లోధీ రోడ్ విద్యుత్తు దహనవాటికలో మంగళవారం మధ్యాహ్నం ప్రణబ్ ముఖర్జీ అంత్యక్రియలు అధికారిక లాంఛనాల నడుమ పూర్తైన విషయం తెలిసిందే. 21 రోజుల పాటు మృత్యువుతో పోరాడి సోమవారం సైనిక ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచిన ప్రణబ్ భౌతిక కాయాన్ని సందర్శించడానికి అధికార, అనధికార ప్రముఖులు, వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు, ప్రజలు ఆయన నివాసానికి తరలివచ్చారు. కొవిడ్-19 ఆంక్షలను పాటిస్తూనే వారంతా మహానేతను కడసారిగా సందర్శించుకున్నారు.

# 'ఇండియన్లు, చైనీయులు దేశం విడిచి వెళ్లిపోండి'




**టెక్సాస్:** అమెరికాలో మరోసారి జాత్యహంకార బెదిరింపుల కలకలం రేగింది. స్వదేశానికి తిరిగి వెళ్లకపోతే కాల్పులకు దిగుతామంటూ గుర్తు తెలియని దుండగులు టెక్సాస్‌లోని ఇర్వింగ్ నివాసికి మెయిల్ పంపించారు. వలసదారుల వల్ల స్థానిక అమెరికన్లకు ఉద్యోగాలు రావడం లేదని, కాబట్టి వెంటనే దేశాన్ని విడిచి వెళ్లిపోవాలంటూ హెచ్చరించారు. లేని పక్షంలో విచక్షణారహితంగా కాల్పులకు దిగుతామంటూ బెదిరించారు. అమెరికాలో నివసిస్తున్న భారతీయులు, చైనీయులు సహా ఇతర ఆసియా దేశాల ప్రజలను ఉద్దేశించి జాతి వివక్ష పూరిత వ్యాఖ్యలు చేశారు. ఈ విషయం గురించి సమాచారం అందుకున్న పోలీసులు అమెరికా పోస్టల్ సర్వీస్‌ను సంప్రదించి విచారణ ముమ్మరం చేశారు. లేఖ రాసిన దుండగుల చిరునామా కనుక్కునే ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఇలాంటి వేధింపులు, విద్వేషపూరిత చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇర్వింగ్ పోలీసులు స్పష్టం చేశారు. అదే విధంగా ఇలాంటి మెయిల్స్ ఇంకా ఎవరికైనా వచ్చి ఉంటే తమకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు... "ఐటీ ఇండస్ట్రీ, ఇతర రంగాల్లో భారతీయులు, చైనీయుల కారణంగా అమెరికా పౌరులు ఉద్యోగాలు కోల్పోతున్నారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే మీరంతా దేశాన్ని విడిచి వెళ్లిపోవాలి. లేనట్లయితే మీరు పనిచేసే చోట, స్విమ్మింగ్ పూల్ లేదా ప్లేగ్రౌండ్ ఇలా ఎక్కడైనా విచక్షణారహితంగా కాల్పులకు దిగడం కంటే మాకు వేరే మార్గం లేదు" దుండగులు పంపిన లేఖను ఫేస్‌బుక్‌లో షేర్ చేస్తూ కమ్యూనిటీ అలర్ట్ జారీ చేశారు. కాగా యూఎస్ హౌజ్ క్యాండిడేట్ (టెక్సాస్-24), డెమొక్రటిక్ పార్టీ నేత కాండేస్ వాలేన్‌జులా మాట్లాడుతూ.. "ఉత్తర టెక్సాస్‌లో ఇలాంటి విద్వేషానికి తావులేదు. మనమంతా కలిసి కట్టుగా ఉండి ఇలాంటి పిరికిపంద చర్యలను, జాత్యహంకార, విభజన పూరిత చర్యలను తిప్పికొట్టాలి. ఇలాంటి ఘటనలకు మరింత ఆజ్యం పోయకుండా, ఉద్రిక్తతలు చల్లారేలా వ్యవహరించాలి"అని విజ్ఞప్తి చేశారు.

# గంటల్లోనే 4.2 బిలియన్ డాలర్లు"జూమ్"



**న్యూఢిల్లీ :** కరోనా కాలంలో టెక్ ప్రపంచంలో అత్యంత ధనవంతుల ఆదాయం జామ్ జామ్ అంటూ రికార్డు స్థాయిలో పరుగులు పెడుతోంది. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ ఒక రోజులో నికర విలువ13 బిలియన్ డాలర్లు పెరగ్గా, టెస్లా సీఈఓ ఎలోన్ మస్క్ ఆదాయం గత నెల 24 గంటల్లో 8 బిలియన్లు పెరిగింది. తాజాగా రికార్డు ఆదాయం సాధించినవారి జాబితాలో ప్రముఖ వీడియో కాన్ఫరెన్సింగ్ యాప్ జూమ్ వీడియో కమ్యూనికేషన్స్ వ్యవస్థాపకుడు, సీఈఓ ఎరిక్ యువాన్ చేరారు. ఆగస్టు 31న ప్రకటించిన జూలై 31తో ముగిసిన త్రైమాసిక ఫలితాల్లో జూమ్ ఆదాయం 355 శాతం పెరిగి 663.5 మిలియన్ డాలర్లకు చేరుకుంది. కేవలం ఒక సంవత్సరంలో ఆదాయం దాదాపు నాలుగు రెట్లు పెరుగుదలను నమోదు చేసింది. దీంతో కంపెనీ షేర్లు 26 శాతం ఎగిసాయి. ఎరిక్ యువాన్ కొద్ది గంటల్లోనే వందల కోట్ల డాలర్లను తన సంపదకు జోడించుకున్నారు. ఫలితంగా అతని సంపద 4.2 బిలియన్ డాలర్ల మేర పెరిగిందని బ్లూమ్‌బెర్గ్ నివేదించింది. జూమ్ వీడియో పేరు ఇదే జోరు కొనసాగిస్తే యువాన్ సంపద 20 బిలియన్ డాలర్లకు మించిపోతుందని పేర్కొంది. కరోనా వైరస్ మహమ్మారి సంక్షోభ సమయం, లాక్ డౌన్ నిబంధనల కారణంగా ప్రజలు వర్చువల్ జీవితానికి అలవాటు పడాల్సిన పరిస్థితి. దీంతో వీడియోకాలింగ్ యాప్ కు భారీ ఆదరణ లభించింది. దీంతో ఈ త్రైమాసికంలో యువాన్ ఆదాయం గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే నాలుగు రెట్లు పెరిగింది. సుమారు 50 మిలియన షేర్లతో కంపెనీలో దాదాపు 29 శాతం వాటా యువాన్ సొంతం. ఏప్రిల్ 2019లో పబ్లిక్ ఆఫర్ నాటికి ఇది 22 శాతంగా ఉంది. కాగా ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్స్ జాబితా ప్రకారం యువాన్ నికర విలువ 14.4 బిలియన్ల డాలర్లు.




## విజయనగరం, శ్రీకాకుళం, కాకినాడ వార్తలు



భాద్రపదమాస పౌర్ణమి సందర్భంగా శ్రీ హరి హర సుత అయ్యప్ప స్వామికి ఉదయం పంచామృత అభిషేకాలు మరియు పూజలు నిర్వహించారు.

**– వార్తావళి, విజయనగరం**



శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి కి భాద్రపదమాస పౌర్ణమి సందర్భంగా సాయంత్రం లిసహస్ర కుంకుమార్చన మరియు గోరింటాకు తొ ప్రత్యేక పూజ నక్షత్ర హారతులులి ఇవ్వటం జరిగింది.

**– వార్తావళి, విజయనగరం**

# కరెంటు కోతలపై వివరణ



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 2 :** భారతీయ జనతా పార్టీ విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు శ్రీమతి రెడ్డి పావని ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ విష్ణు ను కలిసి విజయనగరం పట్టణంలో కరెంటు కోత సమస్య గురించి వివరించడం జరిగింది. విజయనగరం పట్టణంలో ఉన్న ఓవర్లోడ్ సమస్య గురించి, అలాగే సమయపాలన లేకున్నా ఉన్నా కరెంటు కోత ల గురించి, ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తుల గురించి రెడ్డి పావని సుపేరింటెండెంట్ ఇంజనీర్ కి వివరించటం జరిగింది. అతను కూడ సానుకూలంగా స్పందిస్తూ తగు చర్యలు తీసుకుంటాము అని ఎక్కడ అవసరం అయితే అక్కడ కొత్త ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేస్తాము అని తెలియచేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో విజయనగరం పట్టణ తూర్పు మండల అధ్యక్షులు కొండల శ్రీనివాసరావు దాసన్నపేట ఏరియా లో విభాగంలో కరెంటు సమస్యల గురించి తెలియచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బగ్గం రాజేష్ కుమార్, తీగల హరి, బూర జగ్గారావు, ముని పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లకు రెండు రోజుల్లోగా చెల్లింపులు

## సంయుక్త కలెక్టర్ సుమిత్ కుమార్




**శ్రీకాకుళం, వార్తావళి, సెప్టెంబర్ 2 :** జిల్లాలోని రేషన్ డీలర్లకు రెండు రోజుల్లోగా చెల్లింపులు జరగాలని, లేనిచో తీవ్రమైన చర్యలు తీసుకుంటామని సంయుక్త కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను హెచ్చరించారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ గత వారం రోజులుగా రేషన్ డీలర్లు సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి విదితమే. అందులో భాగంగా బుధవారం ఉదయం రేషన్ డీలర్ల మండల అధ్యక్షులు, డీలర్లతో జె.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లకు సంబంధించిన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, వాటిపై సానుకూలంగా స్పందించే అవకాశ ముందని తెలిపారు. అంతవరకు ప్రజలకు ఇబ్బందిలేకుండా చూడాల్సిన బాధ్యత డీలర్లపై ఉందన్నారు. ప్రజలకు బియ్యం, పప్పు వంటి నిత్యావసర సరుకులను సకాలంలో పంపిణీచేయాలని ఆయన సూచించారు. తమకు చెల్లించాల్సిన కమీషన్ డబ్బులు సకాలంలో చెల్లిస్తే సమస్యలు ఉండబోవని డీలర్లు జె.సికి వివరించడంతో రెండు రోజుల్లోగా కమీషన్ చెల్లించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. కమీషన్ చెల్లింపులు జరగని డీలర్లు ఎవరైనా ఉంటే వారి వివరాలను తమ దృష్టికి తీసుకురావాలని, చెల్లింపులు చేయని ఏ.ఎస్.ఓ ( సహాయ పౌర సరఫరాల అధికారి )లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతీ జిల్లాలో ఏ.ఎస్.ఓలు బాధ్యతగా వ్యవహరిస్తున్నారని, కాని ఈ జిల్లాలో అది కనబడటం లేదని ఏ.ఎస్.ఓలపై జె.సి మండిపడ్డారు. అధికారులు సక్రమంగా విధులను నిర్వర్తించాలని, అలాచేయని ఏ.ఎస్.ఓలను ఇంటికి పంపేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎ.కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో 10 విడతలు రేషన్ పంపిణీ జరగగా, జిల్లాలో 9 విడతల రేషన్ మాత్రమే పంపిణీ జరిగిందన్నారు. జిల్లాలో పిడిఎస్ 5 విడతల కమీషన్ కు గాను 3 విడతల కమీషన్ల క్రింద 3 కోట్ల 58 లక్షలు మంజూరుచేయడం జరిగిందన్నారు. మిగిలిన వారి నుండి పూర్తిస్థాయిలో వివరాలు లేనందున చెల్లింపులు జరగలేదని చెప్పారు. జిల్లాలో 2015 రేషన్ షాపులకు గాను 829 రేషన్ షాపుల డీలర్లకు కమీషన్ బకాయిలు చెల్లించామని, మరో 262 డీలర్లకు పాన్ కార్డులు లేని కారణంగా జమకాలేదని, పాన్ నెంబర్ ఇచ్చిన తక్షణమే వారికి చెల్లింపులు చేస్తామని జె.సికి తెలిపారు. అలాగే 462 మంది డీలర్లు నామినీస్ కేటగిరీ అప్షన్ ఇచ్చారని వారికి కూడా చెల్లింపులు చేసేందుకు చర్యలు తీసుకోబోతున్నట్లు చెప్పారు. మిగిలిన 462 మంది వివరాలు పూర్తిగా అందజేయని కారణంగా జమచేయలేదని వాటి వివరాలు అందిన వెంటనే జమచేస్తామని జె.సికి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ( ఇన్ ఛార్జ్ ) శేష శైలజ, శ్రీకాకుళం, పాలకొండ సహాయ పౌర సరఫరాల అధికారులు అడపా ఉదయ్ భాస్కర్, సన్నాయి పంతులు, రేషన్ డీలర్ల మండల అధ్యక్షులు బొడ్డేపల్లి రవికుమార్, పి.వి.రమేష్, చిట్టి రామారావు, ఈశ్వరరావు, శిమ్మనాయుడు, అప్పారావు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# డేటా ఇన్నోవేషన్ బజార్ 2020 విజేతల ప్రకటన

**విశాఖపట్నం,** స్టార్టప్‌లు మరింత పురోగతి సాధించేలా ఉత్తేజాన్ని అందించే దిశలో వెస్టర్న్‌డిజిటల్ తన అగ్రగామి స్టార్టప్-ఛాలెంజ్-డేటా ఇన్నోవేషన్ బజార్ 2020ను ముగించింది. డేటా ఇన్నోవేషన్ బజార్ 2020ను స్టార్టప్ ఇండియా మరియు ఇన్వెస్ట్ ఇండియా భాగస్వామ్యాలతో నిర్వహించారు మరియు ఎకోసిస్టం భాగస్వాముల్లో ఎలక్ట్రానిక్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, సైన్స్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ మరియు ది ఇండస్ ఎంటర్‌ప్ర్యూనర్స్ ఉన్నారు. వార్షిక స్టార్టప్ చాలెంజ్‌లో ఆరోగ్య సేవలు, విద్య, సేద్యం, ఇంధనం, పర్యావరణం, స్మార్ట్ రవాణా మరియు స్మార్ట్ సిటీలకు డేటా-ప్రేరిత పరిష్కరణలను ఉత్తేజన అందించే వేదికను అందించింది. ప్రపంచంలో మూడవ అతి పెద్ద స్టార్టప్ ఎకోసిస్టంగా భారతదేశం నిలిచింది. నేడు స్టార్టప్‌లు ఎక్కువ వేగాన్ని పొందుతున్నాయి మరియు పారిశ్రామికవేత్తల భాగస్వామ్యానికి, ఎక్కువ విస్తృతం అయ్యేందుకు మరియు విస్తరణ చేసేందుకు వేచి చూస్తున్నారు. కార్పొరేట్ వలయం స్టార్టప్‌లతో క్రియాశీలకంగా ఉండగా, కార్పొరేషన్లు మరింత సదృఢంగా మారేందుకు నూతన దృష్టికోణాన్ని పొందేందుకు సహకారం అందిస్తోంది. వెస్టర్న్‌డిజిటల్ తన కార్యకలాపాల్లో భాగమైన డేటా ఇన్నోవేషన్ బజార్ భారతదేశంలో సుప్రియా ధండా నేతృత్వంలో రూపొందించారు మరియు పారిశ్రామికవేత్తలకు వారి డేటా ప్రేరిత ఆలోచనలను ప్రదర్శించేందుకు మరియు ప్రముఖ భాగస్వాములతో నెట్‌వర్కు నిర్మించుకునేందుకు సహకారాన్ని అందిస్తోంది. డేటా ఇన్నోవేషన్ బజార్ 2020 విజేతలను ఇండియా కంట్రీ మేనేజర్ మరియు ఉపాధ్యక్షురాలు సుప్రియా ధండా తన కార్యాలయంలో నిర్వహించిన వర్చువల్ కార్యక్రమంలో ప్రకటించగా, ఈ సందర్భంలో ఇన్వెస్ట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ దీపక్ బాగ్లా, వెస్టర్న్ డిజిటల్ ఎగ్జిక్యూటివ్ లీడర్‌షిప్ సభ్యులు, ప్రభుత్వ మరియు ముందంజలో ఉన్న విద్యా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పగబట్టిన పాము.. ఒకే నెలలో 8 సార్లు కాటేసింది..

## ఆ వ్యక్తి మృత్యుంజయుడు



పాము పగ మామూలుగా వుండదనేందుకు ఈ ఘటనే నిదర్శనం. ఓ వ్యక్తిని వెంటాడుతున్న పాము అతనిని ఎనిమిది సార్లు కాటేసింది. కాటేసిన ప్రతిసారీ మృత్యువు అంచుల దాకా వెళ్లి బతుకుతున్నాడు ఆ వ్యక్తి. చివరికి ఆ పాము బారిన పడి రోజు నరకయాతన అనుభవిస్తున్నానని.. పాము నుంచి దేవుడే తనను రక్షించాలని వాపోతున్నాడు. ఉత్తరప్రదేశ్‌లోని బస్తీ జిల్లా రాంపూర్ గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. 17 ఏళ్ల యశ్‌రాజ్ మిశ్రాకు పాము గండం పట్టుకుంది. ప్రతీ క్షణం పాము భయం వెంటాడుతోంది. ఎక్కడికి వెళ్లినా, ఏ పని చేసినా ఉలిక్కి పడుతున్నాడు. పాము కారణంగా మిశ్రాకు నిద్రకూడా పట్టట్లేదు. ఎంత జాగ్రత్తగా ఉన్నా పాము అతన్ని వదలట్లేదు. ఒకే నెలలో ఎనిమిది సార్లు అతన్ని ఆ పాము కాటేసింది. ఆగస్ట్ 25న 8వసారి కాటేసింది. ఆ పామును ఎలాగైనా వదిలించుకోవాలని వెతికి మరీ పాముల్ని పట్టుకునే సంస్థకు కాల్ చేశాడు. వాళ్లొచ్చినప్పుడు ఎంత వెతికినా పాము కనిపించలేదు. పామును వదిలించుకోవడం తన వల్ల కాదని డిసైడైన మిశ్రా... మూడుసార్లు కాటేసిన తర్వాత... బహదూర్‌పూర్‌లో ఉన్న తన బంధువుల ఇంటికి వెళ్లాడు. అదేం చిత్రమో గానీ... అక్కడికీ వచ్చి మరీ పాము కాటేసింది. దాంతో... ఇక తాను బంధువుల ఇంట్లో ఉండటం వ్యర్థమని మళ్లీ సొంతూరికే వచ్చాడు. అక్కడ మరో నాలుగుసార్లు వేటు తప్పలేదు. ఇంట్లోవాళ్లు చాలా భయపడుతున్నారు. చుట్టుపక్కల వాళ్లు భయపెడుతున్నారు. ఇందులో చిత్రమేమిటంటే.. ఇన్నిసార్లు కాటేసినా మిశ్రా చనిపోలేదు. అలాగని అది విషం లేని పాము కూడా కాదు. కాకపోతే విషస్థాయి తక్కువగా ఉంది. దానికి తోడు డాక్టర్ తగిన ఇంజెక్షన్లు ఇస్తూ కాపాడుతున్నాడు. ఇంతకీ ఎందుకు అతన్నే కాటేస్తోందో తెలియట్లేదు. అతను గానీ, కుటుంబ సభ్యులు గానీ... పాములకు ఏ హానీ చెయ్యలేదనీ, ఎప్పుడూ ఏ పామునీ చంపలేదని చెబుతున్నారు. మరి ఈ పాము పగకు కారణం ఏంటో తెలియరాలేదు. పాము పగ పట్టి ఉంటుందని, స్థానిక పూజారుల సూచన మేరకు పూజలు కూడా చేశాం. అయినా లాభంలేకుండా పోయింది. ఆ పాము మావాణ్ని ఏం చేస్తుందోనని భయంగా ఉంది. మావాడిని ఆ పైవాడే కాపాడాలి' అని యశ్‌రాజ్ అమ్మానాన్నలు కన్నీరుమున్నీరవుతున్నారు.

# రక్తదాన శిబిరం



**సాలూరు, వార్తావళి, సెప్టెంబర్ 2 :** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు(బాలు) ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ముందుగా సర్వమత ప్రార్ధనలు చేసిన అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా బీజేపీ అధ్యక్షురాలు శ్రీమతి రెడ్డి పావని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిరులు కురిపించే సినీరంగాన్ని వదిలిపెట్టి, ప్రజాసేవకుడుగా సేవచేస్తూ, దానధర్మాలు చేస్తూ,రాజకీయాల్లో నూతన ఒరవడికి తనదైన శైలిలో బాటలువేస్తూ జనహితమే పవన్ కళ్యాణ్ ఆశయంగా ముందుకెళ్తున్నారని, ఈ ఆలోచనా విధానాలతో ఖచ్చితంగా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ, జనసేన ప్రభుత్వ స్థాపనే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. జనసేన నాయకులు అదాడ మోహనరావు మాట్లాడుతూ ఈ వారోత్సవాల్లో పవన్ కళ్యాణ్ ఆశయాలును ప్రజలతో మమేకమైన సేవకార్యక్రమాలు చెబట్టడం అభినందనీయమని జిల్లా చిరంజీవి యువతను,జనసై నుకులను అభినందించారు.చివరిగా జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు బాలు మాట్లాడుతూ నిన్న చిత్తూరు జిల్లాలో ముగ్గురు జనసైనుకుల ఆకస్మిక మరణం వలన రాష్ట్రంలో అభిమానులంతా ఆడంబరాలకు పోకుండా కనీసం కేక్ కట్ చేయకుండా కేవలం జనసైనుకులంతా నిరాడంబరంగా సేవకార్యక్రమాలు చేశామని,ముందుముందు పవన్ కళ్యాణ్ ఆశయాలతో ను,జనసేన సిద్ధాంతాలతోను ప్రజలకు అండగా ఉంటూ పనిచేస్తామన్నారు.47 మంది రక్తదానం చేసిన ఈ కార్యక్రమంలో బీజేపీనయకులు బగ్గం రాజేష్. తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కొబ్బరి దినోత్సవం.. డయాబెటిస్ వున్నవారు..?



సెప్టెంబర్ 2ను ప్రపంచ కొబ్బరి దినోత్సవంగా జరుపుకుంటారు. కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. గుండెను ఈ కొబ్బరి నీళ్లు పదిలంగా వుంచుతాయి. శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తాయి. దాహం సమస్యను చెక్ పెడతాయి. ఈ నీళ్లు ఎన్ని తాగినా శరీరంలో కొవ్వు పెద్దగా ఏర్పడదు. అందుకే అంటారు ఒక కొబ్బరిబోండాం, ఒక సెలైన్ బాటిల్‌తో సమానం అని. రెండో ప్రపంచ యుద్ధంలో సెలైన్ కొరత రావడంతో గాయప డిన వారికి కొబ్బరి బోండాలనే ఇచ్చారు. లేత కొబ్బరి బొండాల్లో 90 నుంచి 95 శాతం నీరు, 24 కేలరీల శక్తి ఉంటుంది. 100 గ్రాముల కొబ్బరి నీటి నుంచి 17.4 క్యాలరీల ఎనర్జీ లభిస్తుంది. అండమాన్ నికోబార్ దీవుల్లో వందేళ్ల కిందటి వరకూ డబ్బు బదులు కొబ్బరి బోండాలు ఇచ్చుకునేవాళ్లు. మాల్దీవుల జాతీయ వృక్షం కొబ్బరి చెట్టు. ఎన్నో ప్రయోజనాలు ఉండబట్టే... సెప్టెంబర్ 2ను ప్రపంచ కొబ్బరి దినోత్సవంగా ప్రకటించారు. కొబ్బరి బోండాంతో ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలున్నాయి. డయాబెటిస్ వున్నవారు కొబ్బరి నీళ్లు సేవిస్తే చక్కెర స్థాయిలు తగ్గిపోతాయి. ఇన్సులిన్‌లో వేగం పెరుగుతుంది. ఈ నీటిలోని మెగ్నీషియం టైప్ 2 డయాబెటిస్, ప్రీ-డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలుచేస్తుంది. అలాగే సూక్ష్మక్రిములు, విష వ్యర్థాల నుంచీ కొబ్బరి నీళ్లు మనల్ని కాపాడతాయి. బీపీని కంట్రోల్‌లో ఉంచుతాయి. ఎక్సర్‌సైజ్ చేశాక కొబ్బరినీళ్లు తాగాలి. అప్పుడు బాడీలో నీరసాన్ని ఈ వాటర్ తగ్గిస్తాయి. ఇంకా కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా చెయ్యడానికి కొబ్బరి నీళ్లు సరైన ఆప్షన్. మంచినీళ్ల కంటే ఇవి బాగా పనిచేస్తాయి. కొబ్బరి నీళ్లలో ఫైబర్, విటమిన్ సి, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. నీరసంగా ఉండేవారు కొబ్బరి బోండాలు తాగితే సరిపోతుందని వైద్యులు చెప్తున్నారు. ప్రపంచ కొబ్బరి దినోత్సవాన్ని తొలిసారిగా 2009 సంవత్సరంలో జరిపారు. కొబ్బరి వాడకం దాని ప్రయోజనాల గురించి ప్రపంచ ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రపంచ కొబ్బరి దినోత్సవం జరుపుకుంటారు. ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక కమిటీ ఈ దినోత్సవాన్ని గుర్తించింది.

# దివంగత బుగత సూరిబాబు సంతాప సభకు కార్యకర్తలంతా హాజరవ్వాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి, సహాయ కార్యదర్శులు ఒమ్మి రమణ, అలమండ ఆనందరావు**




**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 2 :** సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, విజయనగరం నియోజకవర్గ కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ దివంగత బుగత సూరిబాబు సంతాప సభ ఈనెల నాలుగవ తేదీన పట్టణంలో ఉన్న అమర్ భవన్ లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నామని కావున జిల్లాలో ఉన్న కార్యకర్తలంతా హాజరవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, సహాయ కార్యదర్శులు ఒమ్మి రమణ, అలమండ ఆనందరావులు పిలుపునిచ్చారు బుధవారం స్థానిక సమరం భవన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కమ్యూనిస్ట్ ఉద్యమాలకు చిరునామా గా చెప్పుకునే దివంగత సూరిబాబు గత నెల 23 న అనారోగ్య కారణాల రీత్యా తుది శ్వాస విడిచారని ఆయన సంతాప సభ ఈనెల నాలుగో తేదీన అమర్ భవన్లో నిర్వహిస్తున్నామని కావున జిల్లాలో ఉన్న కార్యవర్గ సభ్యులు సమితి సభ్యులు ప్రజాసంఘాల ప్రతినిధులు పార్టీ సానుభూతిపరులు వామపక్ష నేతలంతా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు.

# తల్లి ఆవును కొట్టిన వ్యక్తిని దూడ పరిగెత్తుకుంటూ వచ్చి ఏం చేసిందంటే?



మూగ జీవాలు పిల్లల్నీ కాపాడుకోవాలని తల్లి ఏ విధంగా పోరాడుతుందో, పిల్లలు కూడా తల్లి కోసం అలాగే చేస్తాయనేందుకు ఈ ఘటనే నిదర్శనం. తల్లిని కొట్టిన ఓ వ్యక్తిని ఆవుదూడ ఎగిరి ఓ తన్ను తన్నింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఐఎఫ్ఎస్ ఆఫీసర్ సుశాంతా నంద దీన్ని పోస్టు చేశారు. ఇది చూసిన నెటిజన్లు కర్మ అనుభవించక తప్పదు అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఈ వీడియోలో ఓ డైరీ ఫాంలో ఆవుల గుంపు దగ్గరకు ఓ వ్యక్తి వెళ్లాడు. అక్కడ ఆవులను పక్కకు వెళ్లాలంటూ కర్ర తీసుకొని కొట్టాడు. హేయ్ హేయ్ అంటూ బెదిరించాడు. అంతలోనే ఆ పక్క నుంచి ఆవు దూడ పెరిగెత్తుకు వచ్చింది. అంతేకాకుండా కోపంతో పైకి ఎగిరి వెనక కాళ్లతో బలంగా తన్నింది. అతడు వెనక్కి పేడలో పడిపోయాడు. దీంతో అతని తెల్ల చొక్కా కాస్తా పేడమయం అయింది. ఆ తర్వాత మెల్లగా అక్కడి నుంచి లేచి పక్కకు వెళ్లిపోయాడు. ఎక్కడ జరిగిందో తెలియదు కానీ, ఇది చాలా మందికి నవ్వు తెప్పిస్తోంది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# విమానంలో గాలి ఆడట్లేదని.. డోర్ ఓపెన్ చేసి రెక్కపై నిల్చిన మహిళ?



గాలి లేకుంటే.. ఏ మనిషి ఎక్కుల సమయం జీవించలేడు. ఇంట్లో గాలి ఆడట్లేదంటే.. డోర్ ఓపెన్ చేస్తారు. బస్సు, ట్రైన్‌లో ఐతే విండో అద్దం తెరుస్తారు. కానీ విమానంలో అయితే పరిస్థితి ఎలా..? అందుకే విమానంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తారు. ఒకవేళ అక్కడ కూడా గాలి ఆడకపోతే పరిస్థితి ఏంటి? ఇలాంటి పరిస్థితే ఓ మహిళకు ఎదురైంది. గాలి ఆడట్లేదని.. ఓ వ్యక్తి ఎమెర్జెన్సీ డోర్ ఓపెన్ చేసింది. ఎమర్జెన్సీ డోర్ ఓపెన్ చేసి బయటకు వచ్చేసింది. అదృష్టం ఏమిటంటే, అప్పటికే విమానం రన్ వే పై ఆగిపోయింది. డోర్ ఓపెన్ చేసుకొని రెక్కపై నిలబడింది. అలర్టైన సిబ్బంది ఆమెను తిరిగి లోపలికి పిలిచారు. ఎందుకు డోర్ ఓపెన్ చేశావని అడిగితే... గాలి ఆడటం లేదని అందుకే డోర్ ఓపెన్ చేసి దిగినట్టు తెలిపింది. ఎయిర్ పోర్ట్ అధికారులు ప్రస్తుతం ఆమెను ప్రశ్నిస్తున్నారు. కావాలనే ఆమె డోర్ ఓపెన్ చేసి దిగితే, ఎయిర్ పోర్ట్ రూల్స్ ప్రకారం ఆమెకు శిక్ష విధించే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది. ఈ ఘటన ఉక్రేయిన్‌లోని కైవ్‌లో జరిగింది. కాకపోతే అప్పటికే విమానం ల్యాండ్ అయి ఉంది కాబట్టి ఎటువంటి ప్రమాదమూ జరగలేదు.

# సంపాదకీయం

## వాక్సిన్ రేసులో వెనకబడవద్దు!

కరోనా తరహా మహమ్మారులను నిర్మూలించే వాక్సిన్ల అందుబాటు విషయంలో ఇప్పటివరకూ అభివృద్ధి చెందిన దేశాలకు, అభివృద్ధి చెందుతున్న దేశాలకు మధ్య పెద్ద వ్యత్యాసం ఉంది. వాక్సిన్ విషయంలో సంపన్న దేశాల దయాదాక్షిణ్యాలపై పేద దేశాలు ఆధారపడకుండా ఉండడానికి భారత్ చొరవ తీసుకుని నాయకత్వం వహించాలి. దుబాయిలో పని చేసే కేరళ వాసి 32 ఏళ్ళ మోహమ్మద్ రజ్లిం అన్వర్ తన చేతికి రోజంతా పెట్టుకునే ఒక పట్టాలో ఉండే సిమ్‌కార్డ్ అతడి ఆరోగ్య పరిస్థితిని, శరీరంలోని మార్పుల్ని 24 గంటలూ పసిగడుతూ రికార్డ్ చేస్తుంది. అతడు కూడ వారానికి ఒకసారి తన ఆరోగ్య పరి?స్థితిపై ఒక ఫారం నింపి ఆసుపత్రిలో అందిస్తాడు. విశ్వవ్యాప్తంగా తన మేధో, ఉత్పత్తి సామర్థ్యాలను ప్రదర్శించడానికి ఉవ్విళ్ళూరుతున్న చైనా తన కరోనా వాక్సిన్‌ను అరబ్ దేశాలలో ప్రయోగాత్మకంగా పరీక్షించడానికి ఎంచుకున్న వేలాది మందిలో అన్వర్ ఒకడు. ప్రపంచమంతటా కరోనా వ్యాప్తికి కారణమైందంటూ అప్రతిష్ఠ మూటకట్టుకున్న చైనా ఆ మహమ్మారిని నియంత్రించడం కోసం తాను రూపొందించిన వాక్సిన్‌కు సంబంధించి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా, బహ్రెయిన్‌లలో ప్రయోగాత్మకంగా పరీక్షలు నిర్వహిస్తోంది. విభిన్న జాతీయులు నివాసముండే గల్ఫ్ దేశాలలో ప్రయోగాలు చేయడానికి మన దేశం వ్యూహరచన చేసే లోపే చైనా దూరిపోయింది. చైనాతో పాటు భారత్, అమెరికా, రష్యా, బ్రిటన్, ఇజ్రాయెల్, యూరోపియన్ యూనియన్ దేశాలు దాదాపు 24 రకాల వాక్సిన్లను ప్రయోగాత్మకంగా పరీక్షిస్తూ ఫలితాలను విశ్లేషిస్తున్నాయి. వాక్సిన్ ఫలితాలు పూర్తి స్థాయిలో ఆమోదయోగ్యంగా ఉంటే దాన్ని దౌత్యపరమైన విజయంగా మలచుకోవడానికి అన్ని దేశాలు ఇప్పటి నుంచే ప్రయత్నాలు ముమ్మరం చేయగా అందులో చైనా అగ్రస్థానంలో ఉంది. మరో వైపు, కరోనా వాక్సిన్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిన పేద, వర్ధమాన దేశాల జాబితాలో భారత్ కూడ ఒకటి. బంగ్లాదేశ్, పాకిస్థాన్, సుడాన్, నైజీరియా, శ్రీలంక కూడ ఈ జాబితాలో ఉన్నాయి. చైనా అందులో లేదు కానీ వాక్సిన్‌ను అందిస్తామని అనేక దేశాలతో ద్వైపాక్షిక ఒప్పందాలు చేసుకుంటోంది. భారత్ మాత్రం ఇప్పటి వరకు ఇలాంటి ఒప్పందాల్ని ఏ దేశంతోనూ చేసుకోలేదు. తమ వాక్సిన్ ఎగుమతిలో మిత్ర దేశాలకు మొదటి ప్రాధాన్యం ఇస్తామని భారతదేశం పేర్కొంది. అంతా సవ్యంగా సాగితే, పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌తో పాటు గల్ఫ్‌దేశాలకు వాక్సిన్‌ను ఎగుమతి చేయడాన్ని, వీలయితే సాంకేతిక పరిజ్ఞానం, ఉత్పత్తి నైపుణ్య సామర్థ్యం బదిలీ చేయడాన్ని భారత్ పరిశీలిస్తోంది. అయితే అటు నేపాల్ నుంచి ఇటు గల్ఫ్‌దేశాల వరకు కరోనా వాక్సిన్ విషయమై చైనా నుంచి ఎదురయ్యే పోటీని భారత్ తట్టుకుని నెగ్గాల్సి ఉంటుంది. విచిత్రమేమిటంటే, ప్రపంచవ్యాప్తంగా ఔషధాల ఉత్పత్తిలో భారత్ మొదటి స్థానంలో ఉన్నప్పటికీ వాటిని స్వంతంగా కనిపెట్టే నైపుణ్యాల లోటు నిజంగా పెద్ద వెలితే. వాక్సిన్ల ఉత్పత్తిలో అగ్రగణ్యంగా ఉన్న పుణెలోని సీరం సంస్థ ఇప్పటికే ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, బ్రిటన్ –స్వీడన్ల ఔషధ దిగ్గజం అస్ట్రజెనెకా రూపొందించిన వ్యాక్సిన్లను, అమెరికాకు చెందిన అగ్రగామి ఔషధ సంస్థల వాక్సిన్లను ఉత్పత్తి చేయబోతోంది. అదే విధంగా మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్‌కు చెందిన బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ పక్షాన పేద దేశాలకు వాక్సిన్లను సరసమైన ధరలకు సరఫరా చేయడానికి కూడ ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్‌కు చెందిన బయొలాజికల్ ఇ(బి.ఇ.) అనే సంస్థ కూడ అమెరికా సంస్థ జాన్సన్ అండ్ జాన్సన్ వారి వాక్సిన్‌ను ఉత్పత్తి చేయడానికి ఒప్పందం చేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన మరో సంస్థ భారత్ బయోటెక్ కూడ స్వంతగా వాక్సిన్ ప్రయోగాలు చేస్తోంది. ఇప్పటి వరకు కరోనా తరహా మహమ్మారులను నిర్మూలించే వాక్సిన్ల అందుబాటు విషయంలో అభివృద్ధి చెందిన దేశాలకు, వర్ధమాన, పేద దేశాలకు మధ్య పెద్ద వ్యత్యాసం ఉంది. కరోనా విషయంలో అభివృద్ధి చెందిన దేశాల దయాదాక్షిణ్యాలపై ప్రపంచం ఆధారపడకుండా ఉండడానికి భారత్ చొరవ తీసుకుని నాయకత్వం వహించాలి. దీంతో చైనాను కట్టడి చేయడంలో దౌత్య విజయంతో పాటు పేద మానవాళికి మేలు చేసిన ఘనత కూడ దక్కుతుంది.

## చరిత్రలో సెప్టెంబర్ — జమలాపురం కేశవరావు జయంతి

ఖతర్ స్వాతంత్ర్యదినోత్సవం

**1893 : సంస్కృతాంధ్ర రచయిత్రి కాంచనపల్లి కనకమ్మ జననం. (మ. 1988)**

**1905 : సుప్రసిద్ధ కవి మరియు రచయిత కొసరాజు జననం. (మ. 1986)**

**1905 : అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త, ఎలక్ట్రాన్‌కు వ్యతిరేక కణమైన పాజిట్రాన్ కనుగొనిన కార్ల్ డేవిడ్ అండర్సన్ జననం (మ. 1991).**

**1908 : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు జమలాపురం కేశవరావు జననం (మ. 1953).**

**1962 : మాజీ భారత పార్లమెంటు సభ్యుడు వినాయకరావు కొరాట్కర్ మరణం. (జ. 1895)**

**1965 : అమెరికన్ నటుడు కార్లోస్ ఇర్విన్ ఎస్టవెజ్ జననం.**

**1971 : భారతదేశ ప్రముఖ రచయిత్రి కిరణ్ దేశాయ్ జననం. (చిత్రంలో)**

**1974 : ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన పర్వతారోహకుడు మల్లి మస్తాన్ బాబు జననం. (మ. 2015)**

**2011 : తెలుగు పాత్రికేయుడు, రచయిత నండూరి రామమోహనరావు మరణం (జ. 1927).**

**2011 : ప్రఖ్యాత పారిశ్రామిక వేత్త, దార్శనికుడు, గొప్ప దాత ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ మరణం. (జ. 1921**



సర్దార్ జమలాపురం కేశవరావు (సెప్టెంబరు 3, 1908 – మార్చి 29, 1953), నిజాం నిరంకుశ పాలను ఎదిరించిన వ్యక్తి. హైదరాబాదు రాష్ట్రానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తొలి అధ్యక్షుడు. ప్రజల మనిషిగా, ప్రజల కోసం జీవిస్తూ, అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజల్లో ధైర్య సాహసాలను నూరిపోయడమే ఆయన ప్రవృత్తిగా జీవించాడు. అందుకే ఆయన్ను అందరూ తెలంగాణ 'సర్దార్'గా పిలుచుకుంటారు. దక్కన్ సర్దార్‌గా, ఉక్కు మనిషిగా ప్రజలు పిలుచుకునే కేశవరావు నిజాం సంస్థానంలో తూర్పు భాగాన ఉన్న ఖమ్మం (నాటి వరంగల్ జిల్లా)లోని ఎర్రుపాలెంలో 1908, సెప్టెంబర్ 3 న జమలాపురం వెంకట రామారావు, వెంకటనరసమ్మలకు తొలి సంతానంగా జన్మించాడు. సంపన్న జమీందారీ వంశంలో పుట్టినా, నాటి దేశ రాజకీయాలు అతనిని ఎంతగానో కలవరపరచాయి. ఎర్రుపాలెంలో ప్రాథమిక విద్య అనంతరం, హైదరాబాదులోని నిజాం కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించాడు. వందేమాతరం గీతాలాపనను నిషేధించినందుకు నిరసనగా, కళాశాల విద్యార్థులను కూడగట్టి, నిరసనోద్యమంలోకి దిగాడు. గీతాన్ని ఆలాపించనివ్వ కపోతే తరగతులకు హాజరుకాబోమని హెచ్చరించాడు. దీంతో చివరకు నిజాం పాలకవర్గం నిషేధాన్ని ఎత్తివేయక తప్పలేదు. ఈఘటన తర్వాత కేశవరావు ఆలోచనా పరిధిని మరింత విస్తృతం చేసి ఆయన వెళ్లాల్సిన మార్గాన్ని మరింత స్పష్టం చేసింది. ఆరడుగుల ఆజానుబాహువైన కేశవరావు, ఎత్తుకు తగ్గ దృఢమైన శరీరం, చెరగని చిరునవ్వుతో నిండుగా కనిపించేవాడు. నిజాం పాలనలో కొనసాగుతున్న వెట్టి చాకిరితో అష్టకష్టాలకు గురవుతున్న ప్రజలను చూసిన కేశవరావు చలించిపోయాడు. దాన్నుంచి ప్రజలను విముక్తం చేయడానికి తెలంగాణ జిల్లాల్లో ముఖ్యంగా వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో కేశవరావు కాలినడకన విస్తృతంగా పర్యటించాడు. ఆ క్రమంలోనే భారత స్వాతంత్ర్యోద్యమం పట్ల, గాంధీ సిద్ధాంతాల పట్ల కేశవరావు ఆకర్షితుడయ్యాడు. 1923లో రాజమండ్రిలో మొదటిసారి మహాత్మా గాంధీ ఉపన్యాసాన్ని విన్న కేశవరావు, 1930లో విజయవాడలో జరిగిన సభలో గాంధీ పరిచయంతో మరింత ఉత్తేజితుడైనాడు. ఆంధ్రపితామహుడుగా మాడపాటి హనుమంతరావు ప్రారంభించిన గ్రంథాలయ ఉద్యమంను తెలంగాణలోని ప్రతి పల్లెలోనూ ప్రచారం గావించాడు. వయోజన విద్యకై రాత్రి పాఠశాలలు నడపడంలో కేశవరావు ముందుండేవాడు. అణగారిన వర్గాల్లో చైతన్యాన్ని నింపడానికి ప్రత్యేక శ్రద్ధను కనపరిచేవాడు. 'హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్' స్థాపనలో కేశవరావు కీలకపాత్ర వహించి, దానికి మొదటి అధ్యక్షుడయ్యాడు. 1938లో దీపావళి సందర్భంగా ఆవిర్భవించిన తెలంగాణ స్టేట్ కాంగ్రెస్‌లో కేశవరావు పాత్ర నిర్వహించాడు. 1938 సెప్టెంబర్ 24 మధ్యాహ్నం మధిరలో గోవిందరావు నానక్, జనార్ధనరావు దేశాయ్, రావి నారాయణ రెడ్డిలతో కలిసి సత్యాగ్రహ దీక్షకు కేశవరావు సిద్ధమయ్యాడు. నిజాం సంస్థానం భారత దేశములో విలీనమైన తరువాత, 1952లో కేశవరావు రాజ్యసభకు ఎన్నికయ్యాడు. జైలు జీవితం, ఉద్యమ సమయంలో భోజనం లేకపోవడం, పార్టీలోని నాయకులు చేసిన మోసంతో అనేక దుష్పరిణామాలు ఒక్కసారిగా సర్దార్‌పై దాడి చేశాయి. ఈ మానసిక ఒత్తిడిలోనే 1953, మార్చి 29న తన 46వ ఏట మరణించాడు.

# కన్నీరుపాలయిన పౌరజనం

(నిన్నటి తరువాయి)



సీతారామలక్ష్మణులు ప్రయాణిస్తున్న రథానికి అడ్డు పడుతున్నారు పౌరులు. పరుగుదీయకుండా రథచక్రాలను పట్టి నిలుపుతున్నారు. తప్పుకోండయ్యా! తప్పుకోండని సుమంత్రుడు హెచ్చరించినా ఫలితం లేకుండా పోతోంది. మహారాజు దశరథుడు చూడాలంటున్నాడంటూ తల్లి కౌసల్య కేకలేస్తూ పరుగున వస్తోంది. అయినా వెనుతిరిగి చూడడం లేదు రాముడు. ధర్మానికి కట్టుబడి రథాన్ని వేగంగా పోనీయమంటున్నాడతను. పోనీయనా? వద్దా? సందిగ్ధంలో ఉన్న సుమంత్రుణ్ణి గమనించాడు రాముడు. అన్నాడిలా. "తండ్రిగారు ఈ దుఃఖాన్ని తట్టుకోలేరు సుమంత్రా! మనం కనిపిస్తున్న కొలదీ ఆయనకు ఈ దుఃఖం ఎక్కువవుతుంది. అది వారి ప్రాణానికే ముప్పు. అది తప్పించడానికే రథాన్ని వేగంగా పోనీయమంటున్నాను." "మహారాణి కేకేసినా రథాన్ని ఎందుకు ఆప లేదని మహారాజు నన్ను అడిగితే?" ప్రశ్నించాడు సుమంత్రుడు. "జనసమ్మర్దంలో మహారాణిగారి అరుపులు వినిపించ లేదని చెప్పు." అన్నాడు రాముడు. సరేనన్నట్టుగా సుమంత్రుడు రథచక్రాలనూ, వెనకభాగాన్నీ పట్టుకుని పరిగెడుతున్న పౌరుల్ని విడువమని ప్రార్థించాడు. మంత్రి మాటను మన్నించి కొందరు విడిచారు. ఇంకొందరు విడువలేదు. గుర్రాలను వేగంగా తోలాడు సుమంత్రుడు. ఆ వేగానికి విడువని వారు కూడా రథాన్ని విడచి, చేతులు జాచి నిలబడిపోయారు. దుమ్ము రేపు కుంటూ రథం వెళ్ళిపోయింది. పరుగుదీసిన రథాన్ని చూశారు మంత్రిసామంతులు. పలవిస్తున్న మహారాజుని చూశారు. అతన్ని సమీపించారు. "తిరిగి రావాలని కోరుకునే ఆప్తుల వెంట హెచ్చుదూరం పోరాదంటారు మహారాజా, ఇది మీకు తెలియనిది కాదు." అన్నారు. "అవునవును" అని, కన్నీరు కారుస్తూ వెళ్ళిపోయిన రథానికి గుర్తుగా చెలరేగిన ధూళిని చూడసాగాడు దశరథుడు. ఒక్కసారిగా చెమటలు పట్టిపోయాడు. చల్లనిగాలి కరువైపోయింది. ఎవరో బంధించినట్టుగా ఆగిపోయిందది. అంతటా వేడిగా, వడగాల్పులే వీస్తున్నాయి. రాముడు లేడు, రామరక్ష లేదనే భయం అయోధ్య అణువణువునా నిండిపోయిందేమో! సన్నగా భూమి కూడా కంపించింది. ధూళి చెదిరిపోయింది. ఎక్కడా రథం కనిపించడం లేదు. పౌరులు వెనుతిరిగి వస్తున్నారు. అంటే... రాముడు సుదూరాలకు వెళ్ళిపోయాడు. నగరాన్ని దాటి వెళ్ళిపోయాడనుకున్నాడు దశరథుడు. నెత్తికొట్టుకున్నాడు. నడిబాట మీద బూడిదలో పడి పొర్లసాగాడు. అతన్ని వారించింది కౌసల్య. కుడిచేయి పట్టుకుని లేవదీసింది. ఆ చేతిని తన భుజంమీద వేసుకున్నది. వచ్చి, ఎడమచేతిని తన భుజంమీద వేసుకోబోయింది కైక, మహారాజుకి ఆసరా కాబోయింది. ఆమె స్పర్శను సహించలేకపోయాడు దశరథుడు. చేతిని వెనక్కి గుంజుకున్నాడు. ఆమెను అసహ్యించుకున్నాడు. "పాపాత్మురాలా! ఇక నుండీ నువ్వు నన్ను తాకరాదు. పో! దూరంగా పో! నీ ముఖం కూడా నాకు చూపించకు." "మహారాజా" దిగ్భ్రమచెందింది కైక. "ఛీ! అధికారం కోసం, డబ్బు కోసం ధర్మాన్ని బలిపెట్టిన నువ్వు, నాకు భార్యవి కావు. బాంధవివి అంతకన్నా కావు. అగ్నిసాక్షిగా ఆనాడు అందుకున్న నీ హస్తాన్ని, ఈనాడు ఇప్పుడు ఈ లోకంలోనూ, పరలోకంలోనూ కూడా విడిచిపెడుతున్నాను. నీ ఇష్టం, నువ్వెలా ఉండాలంటే అలా ఉండు. ఎలా బతకాలంటే అలా బతుకు. అలాగే అధర్మంగా లభించిన ఈ రాజ్యాన్ని నీ కొడుకు భరతుడు బాగున్నదనుకుంటే, దీంతో ఆనందిస్తే వాడు చేసే పరలోక క్రియలు నాకందనక్కర్లేదు." అన్నాడు దశరథుడు. దోసిలితో రాజమార్గంలోని బూడిదను తీసి, శపించినట్టుగా కైక మీదికి విసిరాడు. స్పృహ కోల్పోయాడు. మహారాజు మళ్ళీ స్పృహ కోల్పోడంతో అతన్ని చుట్టుముట్టి పత్నులంతా దుఃఖించ సాగారు. తానిక అక్కడ ఉండడం క్షేమం కాదనుకున్నది కైక. వెళ్ళిపోయిందామె. కాస్సేపటికి దశరథుడు తేరుకున్నాడు. "ఇటు మీరూ, అటు రాముడూ నన్ను ఏకాకిని చేద్దామనుకుంటున్నారా? ధైర్యాన్ని చిక్కబట్టుకోండి, లేవండి." అన్నది కౌసల్య. దశరథుని లేవదీసి, ముందుకు నడిపించింద తన్ని. కైక కోసం చూశాడు దశరథుడు. కనిపించలేదామె. ఎక్కడో ఉండే ఉంటుందనుకున్నాడు. గట్టిగా కేకలేశాడిలా. "ఇదిగో కైకా! ఈ రాజ్యం నీ ఇష్టం, దీన్నేం చేసుకుంటావో చేసుకో! రాముడి లేని రాజ్యం రాజ్యం కాదు. అలాగే రాముడు లేక నేను కూడా లేను. అయిపోయింది, అంతా అయిపోయింది. నేనిక చావడమే మిగిలింది." గుండెలు పగిలేటట్టుగా రోదించాడు. శ్మశానం నుండి తరలి వస్తున్న వాడిలా దీనంగా వెనుతిరి గాడు. దశరథుణ్ణి అనుసరించారంతా. కొట్టుకుంటారు, తిట్టుకుంటారు, భార్యాభర్తలు కాకుండాపోతారా? మన బాధ్యత మనం నిర్వర్తించాలన్నట్టుగా, అలవాటు ప్రకారం, దశరథుణ్ణి కైక మందిరానికి చేర్చారు సేవకులు. ముందుకు అడుగు వెయ్యబోతూ తలెత్తి మందిరాన్ని చూశాడు దశరథుడు. ఎప్పుడూ ప్రేమమందిరంలా కనిపించే ఆ భవనం, నేడు దెయ్యాలమేడలా కనిపించింది. భయపడ్డాడు. వెనుకడుగువేశాడతను. "ఈ రోజు నుంచీ ఈ మందిరానికీ నాకూ బంధం తెగిపోయింది. ఇక నుంచీ నేను కౌసల్య మందిరంలోనే ఉంటాను. నన్ను అక్కడికే తీసుకుని పోండి." అన్నాడు దశరథుడు.

(మిగతా రేపటి సంచికలో)

# పిత్ృ దేవతలారా.. దీవించండి!



'భస్మీభూతమైన శరీరం తిరిగి ఎలా వస్తుంది?' వ్యక్తి బతికి ఉన్నప్పుడు వారికి పెట్టిన భోజనం ఉపయోగమవుతుంది. కానీ, మరణించిన వారికి పిండాలు పెడితే వారికెలా చేరుతాయి? ఇవి కొందరి సందేహాలు. శ్రాద్ధాదులు ఆచరించే మరి కొందరిలోనూ ఈ తరహా అనుమానాలుంటాయి. కానీ, ఎన్నో శాస్త్రీయ ఆధారాలు పునర్జన్మను నిరూపించగా, హైందవ విశ్వాసానికి మూలమైన వేదం శ్రాద్ధాదులను నిర్ధారించింది కూడా. కాబట్టి, వాటిని శ్రద్ధతో ఆచరించాల్సిందే. 'శ్రద్ధయా క్రియతే అనేన ఇతి శ్రాద్ధః'. పెట్టేవారి శ్రద్ధ, సంకల్పబలం, మంత్రశక్తి వల్ల మనం అర్పించే తర్పణ, పిండాదులు సూర్యుని ద్వారా చేరవలసిన వారికి తప్పక చేరుతాయని శాస్త్రాలు చెపుతున్నాయి. పునర్జన్మ ఉన్నదంటున్నాం. ఒకవేళ వారు ఇప్పటికే మరొక జన్మ ఎత్తినా, వారికి శ్రాద్ధాలు నిర్వహించవలసిందే. అలాగే, గయాదులలో శ్రాద్ధాదులు ఆచరించినా, మనం జీవించినంత కాలం పితృదేవతలకు శ్రాద్ధాదులు ఆచరించాల్సిందే. తల్లిదండ్రులు దేవలోకంలో ఉంటే మనం ఇచ్చే పిండరూపంలోని భోజనం వారికి అమృతరూపంలో చేరుతుంది. వారు నాగరూపంలో ఉంటే వాయురూపంలో వారిని చేరుతుంది. దనుజ (దానవులు) రూపంలో ఉంటే మాంసం రూపంలో చేరుతుంది. అలాగే, వారు రాక్షస రూపం (హింసా ప్రవృత్తి గలవారు)లో ఉంటే రక్తం రూపంలో వారిని చేరుతుందని అంటున్నది శాస్త్రం. భద్రమైన పదాన్ని (స్థానం) ఇచ్చేది భాద్రపదం. ఈ మాసంలో సూర్యుడు కన్యారాశిలోకి ప్రవేశించే పక్షాన్ని 'మహాలయ పక్షం' అంటారు. ఒకవేళ కన్యారాశిలోకి సూర్యుడు ప్రవేశించక పోయినా పితృదేవతలందరూ భాద్రపద మాస కృష్ణపక్షాన్ని ఆశ్రయించుకొని ఉంటారు. కాబట్టి, పౌర్ణమినుండి అమావాస్య వరకు 'పితృపక్షం'గా పాటిస్తారు. 'పితణాం మహస్య ఉత్సవస్య ఆలయో మహాలయ'. వసు, రుద్ర, ఆదిత్య రూపాలలో పితృదేవతలను ఉద్దేశించి ఉత్సవాలుగా నిర్వహించే శ్రాద్ధాదులకు ఇది యోగ్యమైన కాలం. కనుకే, దీనిని 'మహాలయం' అన్నారు. భాద్రపద పౌర్ణమి నుండి అమావాస్య వరకు నిత్యం తర్పణాలు, శ్రాద్ధాదులు నిర్వహించే కాలం 'పక్ష మహాలయం'. అయితే, అలాకాక పక్షం రోజులలో ఏ దినంలోనైనా శ్రాద్ధాదులను ఆచరించడం 'సకృన్మహాలయం' అంటారు. ఇదేదైనా, పితృదేవతలు ఊర్ధ్వలోకాలకు వెళ్ళేందుకు ఆచరించే ప్రక్రియయే. ఈ పితృపక్షంలో తల్లి/తండ్రి తిథినాడు శ్రాద్ధం నిర్వహించి భోజనాలు పెట్టాలి. వారి తిథులు జ్ఞాపకం లేకపోయినా, కుదరకపోయినా అమావాస్యనాడు ఆచరించాలని శాస్త్రం అంటున్నది. ఇదీ కుదరకపోతే, కనీసం బియ్యం, పెసరపప్పు, కూరగాయలు వంటివైనా దానం ఇవ్వడం ఆచారం. 'పితృ' అంటేనే 'తల్లి లేదా తండ్రి' అని అర్థం. 'దేవ పితృ కార్యాభ్యాం నప్రమదితవ్యం'. 'దేవపితృ కార్యాలలో అప్రమత్తుడవై ఉండాలని' అంటున్నది 'తైత్తిరీయోపనిషత్తు'లోని శిక్షావల్లి. తల్లిదండ్రులకు నిర్వహించే ఉత్తరక్రియలన్నీ యజ్ఞాలే. 'యజ్ఞం' అంటే ధర్మం, దైవం, పర హితం కోసం ఆచరించే కర్మలు. దేవయజ్ఞం, భూత యజ్ఞం, పితృయజ్ఞం, బ్రహ్మయజ్ఞం, మనుష్య యజ్ఞం– ఈ ఐదు యజ్ఞాలు మానవులకు కర్తవ్యాలుగా నిర్దేశితమైనాయి. జ్ఞానార్జన బ్రహ్మయజ్ఞంగా, దేవతలను సంతృప్తి పరచడానికై 'స్వాహా' పూర్వకంగా సమర్పించే హవనాదులు దేవయజ్ఞంగా, పితృదేవతల తృప్తికై 'స్వధా' పూర్వకంగా ఆచరించే శ్రాద్ధాదులు, అన్నదానాలు పితృయజ్ఞంగా, జీవరాశులకు పెట్టే ఆహారం భూతయజ్ఞంగా, అతిథి అభ్యాగతులకు సమర్పించే భోజనాదులు మనుష్య యజ్ఞంగా పరిగణిస్తాం. తల్లిదండ్రులను, గురువులను, వంశకర్తలను, ఆశ్రితులను, ఆశ్రయమిచ్చిన వారిని, అనాథలను గుర్తించి, వారికి తిలోదకాలను ఇవ్వడం పుణ్యకార్యంగా భావించాలి. 'మరణాంతాని వైరాణి' అంటాడు రాముడు. బంధువుల మధ్య వైరభావన ఉన్నా వారికి తర్పణాదులు విడవవలసిందే. పితృదేవతలను స్మరించి వారికి కృతజ్ఞతలు తెలుపుకునే ఉత్సవమిది. 'కృత' అంటే, చేసిన మేలు, 'జ్ఞ' అంటే, జ్ఞాపకం, 'త' అనగా విధానం. అంటే, 'చేసిన మంచిని గుర్తించి జ్ఞాపకం చేసుకునే పద్ధతే' ఇలా కృతజ్ఞతలు తెలుపడం. 'వారిని ఎందుకు స్మరించాలి?' అంటే, 'అనాదిగా వారిచ్చిన అనుభవ జ్ఞానాన్ని స్వీకరించినందుకు'! కృతజ్ఞతలు తెలుపకపోవడం కృతఘ్నత. చనిపోయిన వారిని 'ప్రేత' అంటారు.

# కోలుకున్న తర్వాత కూడా...



తుఫాన్ వస్తుంది, వెళ్లిపోతుంది! కానీ తుఫాన్ కలిగించిన నష్టం నుంచి కోలుకోవడానికి కొన్ని నెలల సమయం పడుతుంది! కరోనా ఇన్‌ఫెక్షన్ ప్రభావం కూడా అలాంటిదే! కరోనా నుంచి కోలుకున్నా... ఆరోగ్యానికి జరిగిన నష్టం నుంచి కోలుకోవడానికి కూడా సమయం పడుతుంది! మరీ ముఖ్యంగా ఊపిరితిత్తులు, గుండె లాంటి ప్రధాన అవయవాల సామర్థ్యాలను వైద్యుల సలహాలు, సూచనలతో పరిరక్షించుకోవాలి!

కరోనా నుంచి పూర్తిగా కోలుకున్న తర్వాత కూడా ఊపి రితిత్తులు బలహీనపడడం, గట్టిపడడం, కుంచించుకు పోవడం, పూర్తి సామర్థ్యం మేరకు పని చేయలేకపో వడం... ఇలా కరోనా తదనంతర ఇబ్బందులు దీర్ఘకాలం పాటు వెంటాడే వీలుంది. మరీ ముఖ్యంగా తీవ్రమైన కరోనా ఇన్‌ఫెక్షన్ దశకు చేరిన వాళ్లకు ఈ సమస్యలు తప్పవు. అయితే కొవిడ్ ఇన్‌ఫెక్షన్‌తో ఊపిరితిత్తులకు జరిగే నష్టం మూడు అంశాల మీద ఆధారపడి ఉంటుంది. అవేమిటంటే....

**తీవ్రత:** సోకిన కరోనా ఇన్‌ఫెక్షన్ తీవ్రతను బట్టి ఊపిరితిత్తుల స్వభావం, సామర్థ్యం, రూపం మారుతుంది. ఇన్‌ఫెక్షన్ తీవ్రమైతే ఊపిరితిత్తులు సాగే గుణాన్ని కోల్పోయి గట్టిపడతాయి, కుంచించుకుపోతాయి. ఇది తిరిగి సరిదిద్దలేని స్థితి.

**పూర్వ రుగ్మతలు:** క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సీవోపీడీ), ఆస్తమా లాంటి ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు ఉన్నవారికి కరోనా సోకినప్పుడు ఊపిరితిత్తులకు ఎక్కువ నష్టం జరుగుతుంది.

**చికిత్స:** కరోనా సోకిన తర్వాత చికిత్సలో జరిగే జాప్యం వల్ల కూడా ఊపిరితిత్తులకు ఎక్కువ నష్టం అవుతుంది. ఎంత త్వరగా చికిత్స మొదలుపెడితే ఊపిరితిత్తులకు జరిగే నష్టం అంత తక్కువగా ఉంటుంది.

**జ్వరం వస్తే?:** కరోనా నుంచి పూర్తిగా కోలుకున్న తర్వాత కూడా కనీసం రెండు నుంచి మూడు నెలల పాటు వైద్యుల పర్యవేక్షణ అవసరం. వైద్యుల సూచన మేరకు సిటీ స్కాన్ చేయించుకుంటూ ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని ఓ కంట కనిపెడుతూ ఉండాలి. వైద్యులు సూచించిన మందులు క్రమం తప్పక వాడుతూ ఉండాలి. సాధారణంగా కరోనా తగ్గిపోయిన వారం నుంచి రెండు వారాల లోపు మళ్లీ జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల దృష్టికి తీసుకువెళ్లాలి. ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్ తలెత్తిందని తెలిపే ప్రధాన సూచన జ్వరం. కాబట్టి అప్రమత్తంగా వ్యవహరించాలి.

**అసిడిటీతో రెట్టింపు నష్టం!** కరోనా నుంచి కోలుకున్నవారి ఊపిరితిత్తులు ఎంతోకొంత బలహీనపడతాయి. కాబట్టి వాటికి ఏ స్వల్ప ఇబ్బంది కలిగినా వాటి సామర్థ్యం మరింత తగ్గిపోతుంది. వీరికి ఎసిడిటీ ఉంటే, పడుకున్న సమయంలో గొంతులోకి తన్నుకొచ్చే యాసిడ్లు స్వల్ప పరిమాణాల్లో ఊపిరితిత్తుల్లోకి చేరే ప్రమాదం ఉంటుంది. ఇలా చేరుకున్న యాసిడ్ వల్ల ఊపిరితిత్తులు క్రమేపీ మరింత బలహీనపడతాయి. కాబట్టి ఎసిడిటీ ఉన్నవాళ్లు వైద్యుల సూచన మేరకు దాన్ని తగ్గించే మందులు వాడవలసి ఉంటుంది.

**వెంటనే ప్రాణాయామం వద్దు!** కరోనా నుంచి కోలుకున్న వెంటనే ఊపిరితిత్తులను బలపరిచే ప్రాణాయామం చేయడం సరికాదు. కరోనా ఇన్‌ఫెక్షన్‌తో బలహీనపడిన ఊపిరితిత్తులు ప్రాణాయామంలో తీసుకునే వేగవంతమైన శ్వాస ప్రక్రియలతో మరింత అసౌకర్యానికి లోనవుతాయి. బలంగా, వేగంగా శ్వాస తీసుకుని వదిలే వ్యాయామాలతో ఊపిరితిత్తుల మీద పగుళ్లు ఏర్పడే ప్రమాదం ఉంది. కాబట్టి ప్రారంభంలో అలోమ, విలోమ వ్యాయామాలు చేయడం మేలు. ఊపిరితిత్తులు పూర్తిగా కోలుకుని, ప్రాణాయామానికి అనువుగా మారినట్టు వైద్యులు ధ్రువీకరించిన తర్వాతే భస్త్రిక లాంటి ప్రాణాయామ ప్రక్రియలను సాధన చేయాలి.

ఆ.వె.
చాకుపీసుపైన
చాకచక్యముగచెక్కె!
భవ్యమైనట్టి రాముని
దివ్యప్రతిమ
ఎట్లు నిపుణుల నేరుపు
నెన్నగలము?
తెలిసి
మెలగుమయ్య!
తెలుగు వాడ!



– మల్లాది సోమేశ్వర శర్మ, 9603995769

మరణం లేని మహనీయుడు...!!!
(వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా)
మా దేవుడు దివికేగిన రోజు...!
మా ప్రాణం తల్లడిల్లిన రోజు...!
మా కళ్ళు కన్నీళ్లతో మసక బారిన రోజు...!
మేము గుండెల విసెల ఏడ్చిన రోజు...!
నా తెలుగు జాతి అనాధైనరోజు...!
రాజన్న భౌతికంగా దూరమై మన గుండెల్లో ప్రాణమై నిలిచిన రోజు...!
మా మనసుల్లో దేవుడి స్థానం మారిన రోజు...!
ఎన్ని జన్మలెత్తి నీ రుణం తీర్చుకోగలం...!
ఎన్ని జన్మ లెత్తితే నిన్ను మరువగలం...!
రెండు మరువులెం రాజన్న...!
మరో సారి రెండు కన్నీటి బిందువులు నీ అభిషేకానికి జారవిడుస్తూ...నీకు అశ్రు నివాళి...!
జోహార్ రాజన్న...
అమరహే... డాక్టర్
వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి...



– నగేష్ వర్మ
విశాఖపట్నం

# 'వకీల్ సాబ్' మోషన్ పోస్టర్.. అరుపులే..!




పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా 'వకీల్ సాబ్' మోషన్ పోస్టర్ విడుదల పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న చిత్రం 'వకీల్ సాబ్'. ప్రముఖ నిర్మాత బోనీ కపూర్ సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, బే వ్యూ ప్రాజెక్ట్స్ పతాకాలపై దిల్‌రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీరామ్ వేణు దర్శకుడు. పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు(సెప్టెంబర్ 2) సందర్భంగా ఈ సినిమా మోషన్ పోస్టర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఒక వైపు మహాత్మాగాంధీ ఫొటో, మరో వైపు అంబేద్కర్ ఫొటో మధ్య పవన్ లాయర్ కోటు వేసుకుని నిలబడ్డారు. ఓ చేతిలో బేస్‌బాల్ స్టిక్, మరో చేతిలో క్రిమినల్ లా అనే పుస్తకం పట్టుకుని పవన్ ఠీవిగా నిలబడి ఉన్నలుక్‌తో ఉండేలా మోషన్ పోస్టర్ ప్రేక్షకాభిమానుల అంచనాలను మించేలా ఉంది. ఈ మోషన్ పోస్టర్ బ్యాగ్రౌండ్‌లో సత్యమేవ జయతే ... అనే బీట్ వినిపిస్తుంది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ.. "పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్‌గారి పుట్టినరోజు సందర్భంగా మోషన్ పోస్టర్ విడుదల చేయడం హ్యాపీగా ఉంది. ఆయన అభిమానులు, సినీ ప్రేక్షకులు కోరుకునేలా ఓ పవర్‌ఫుల్ లాయర్ పాత్రలో పవన్‌కళ్యాణ్ గారు కనిపించబోతున్నారు. కరోనా వైరస్ పరిస్థితులు కాస్త చక్కబడ్డ తర్వాత మిగిలిన షూటింగ్‌ను పూర్తి చేసి సినిమాను వీలైనంత త్వరగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం" అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: ఎస్.ఎస్.తమన్, సినిమాటోగ్రఫీ: పి.ఎస్.వినోద్, ప్రొడక్షన్ డిజైన్: రాజీవన్, ఎడిటింగ్: ప్రవీణ్ పూడి, డైలాగ్స్: తిరు, యాక్షన్ రవివర్మ, వి.ఎఫ్.ఎక్స్: యుగంధర్, కో ప్రొడ్యూసర్: హర్షిత్ రెడ్డి, సమర్పణ: బోనీ కపూర్, నిర్మాతలు: దిల్‌రాజు, శిరీష్, దర్శకత్వం: శ్రీరామ్ వేణు.

# స్టార్ స్టేటస్ అందుకునే అదృష్టం ఆమెకి లేనట్టేనా..?



నభా నటేష్.. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో దూసుకువచ్చిన ఈ భామ, ఆ తర్వాత చేసిన చిత్రాల ద్వారా సరైన విజయం అందుకోలేకపోయింది. ఇస్మార్ట్ శంకర్ లో ఆమె పలికిన డైలాగులు, స్క్రీన్ ప్రెసెన్స్ ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసాయి. ఆ సినిమా చూసిన వాళ్ళందరూ నభా నటేష్ తెలుగులో స్టార్ హీరోయిన్ గా ఎదుగుతుందని ఆశించారు. కానీ అలా జరగలేదు. ఇస్మార్ట్ తర్వాత వచ్చిన డిస్కోరాజా బాక్సాఫీసు వద్ద తేలిపోయింది. ఐతే ప్రస్తుతం నభా నటేష్ హీరోయిన్ గా నటించిన చిత్రం సోలో బ్రతుకే సో బెటరు. సాయి ధరమ్ తేజ్ హీరోగా రూపొందిన ఈ చిత్రాన్ని సుబ్బు అనే దర్శకుడు తెరకెక్కించాడు. ఇప్పటివరకూ ఈ సినిమా నుండి రెండు పాటలు రిలీజ్ అయ్యాయి. కరోనా లేకపోతే ఈ పాటికీ థియేటర్లో రిలీజై ఉండేది. ఇస్మార్ట్ సినిమాతో మెస్మరైజ్ చేసిన నభా, ఈ సినిమాతో మరోసారి కుర్రకారు మతిపోగొడుతుందని అనుకున్నారు. కానీ థియేటర్లు తెరుచుకోనందున సోలో బ్రతుకే సో బెటరు చిత్రం ఓటీటీలో రిలీజ్ అవుతుంది. ఓటీటీలో రిలీజ్ అయిన చిత్రాలకి ప్రేక్షకుల నుండి సరైన రెస్పాన్స్ వచ్చినా కూడా స్టార్ స్టేటస్ రావడం కష్టమే. ఎందుకంటే థియేటర్ లో సినిమా విడుదలకి, ఓటీటీ విడుదలకి చాలా తేడా ఉంటుంది. ఇప్పుడు ఆ తేడానే నభా నటేష్ స్టార్ ఆశలపై నీళ్ళు చల్లాయి. థియేటర్లో బొమ్మ ఆడినన్ని రోజులు సినిమా హవా ఉంటుంది. ఆ హవా నటీనటులకి బాగా ఉపయోగపడుతుంది. ఓటీటీలో అలా కాదు. సినిమా చూడగానే మరో సినిమానో వెబ్ సిరీసో వచ్చేస్తుంది. అప్పుడు అంతా అటువైపు వెళ్తారు. కాబట్టి ఓటీటీ ద్వారా స్టార్ హీరోయిన్ అనిపించుకోవడం కష్టమే..

# ఇంత అందంగా ఉంటే మోస్ట్ వాంటెడ్



2016వ సంవత్సరంలో వచ్చిన ఎంఎస్ ధోనీ సినిమాతో ఒక్కసారిగా దేశ వ్యాప్తంగా గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ కియారా అద్వానీ. ఈ అమ్మడు ఒక వైపు సినిమాల్లో నటిస్తూ మరో వైపు వెబ్ సిరీస్ లు చేస్తూ నటిగా మంచి గుర్తింపు దక్కించుకోవడంతో పాటు తన అందంతో రెగ్యులర్ గా సోషల్ మీడియాలో కనువిందు చేస్తూనే ఉంది. తెలుగులో ఈమె నటించింది రెండే సినిమాలు అయినా ప్రేక్షకుల్లో చెరగని ముద్ర వేసింది. ప్రస్తుతం బాలీవుడ్ కే ఈమె పూర్తి సమయం కేటాయిస్తోంది. ఎందుకంటే ప్రస్తుతం కియారా బాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్. హీరోయిన్స్ ఇలాంటి హాట్ ఫొటో షూట్స్ పోస్ట్ చేయడం కామన్. అయితే కియారా పోస్ట్ చేసే ఫొటో షూట్ స్టిల్స్ చాలా ప్రత్యేకంగా అనిపిస్తాయి. ఆమె అందాల ఆరబోతతో పాటు విభిన్నమైన కాన్సెప్ట్ తో ఉంటాయి. కనుక ఈ అమ్మడిని నెట్టింట చూడాలని చాలా మంది ఆశిస్తూ ఉంటారు. ఆమె సోషల్ మీడియా అకౌంట్స్ ను మిలియన్స్ లో ఫాలో అవుతూ ఉంటారు. ఇక మింత్ర కోసం తీసుకున్న ఈ ఫొటో షూట్ లో కియారా లుక్ అదిరింది. ఇంత అందంగా ఉండటం వల్లే ప్రస్తుతం ఈమె బాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారింది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

# శహబాష్ నివేథా..



కరోనా కారణంగా ఇండస్ట్రీలో అందరి కంటే ఎక్కువగా నష్టపోతున్నది నిర్మాతలు అనడంలో ఎలాంటి సందేహం లేదు. కరోనా కారణంగా సినిమాలు విడుదల కాకపోవడం కొన్ని సినిమాలు షూటింగ్ మధ్యలో ఆగిపోవడంతో నిర్మాతలు కోట్లల్లో నష్టపోతున్నారు. అందుకే నిర్మాతల శ్రేయస్సు కోసం హీరోలు నిర్మాతలు ఇతర టెక్నీషియన్స్ అంతా కూడా తమ పారితోషికాల్లో కట్టింగ్స్ ను తమకు తాముగా విధించుకోవాలంటూ సినీ వర్గాల వారు అంటున్నారు. అయితే కొందరు హీరోయిన్స్ మరియు హీరోలు మాత్రం తమ రెగ్యులర్ పారితోషికంనే తీసుకుంటున్నారు. కొందరు అయితే గతంలో కంటే కాస్త ఎక్కవే డిమాండ్ చేస్తున్నారు. వారితో పోల్చితే నివేథా థామన్ చాలా గొప్ప వ్యక్తిగా చెప్పుకోవచ్చు. ఎందుకంటే ఇకపై తాను కొత్తగా కమిట్ అవ్వబోతున్న సినిమాలన్నింటికి కూడా ఇప్పటి వరకు తీసుకున్న పారితోషికం కంటే తక్కువ తీసుకుంటాను అంటూ చెప్పింది. కథ నచ్చితే పారితోషికం విషయంలో పట్టింపు లేకుండానే నటిస్తానంటూ నిర్మాతలకు హామీ ఇచ్చింది. నిర్మాతలకు సపోర్ట్ చేసే ఉద్దేశ్యంతో తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా చెప్పింది. అందంతో పాటు ట్యాలెంట్ కూడా కలిగి ఉన్న నివేథా థామస్ ఇంత మంచి మనసుతో పారితోషికం తగ్గించుకునేందుకు సిద్దం అవ్వడం నిజంగా అభినందనీయం అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. ఆమె మాదిరిగా ఇతర హీరోయిన్స్ కూడా తమ పారితోషికాలను తగ్గించుకుంటే నిర్మాతలకు ఈ సమయంలో చాలా హెల్ప్ చేసిన వారు అవుతారు.

# అందాల నిధినంటూ మళ్లీ నిరూపించింది



హిందీ సినిమాతో నటిగా పరిచయం అయిన నిధి అగర్వాల్ అక్కడ ఆశించిన స్థాయిలో గుర్తింపు రాకపోవడం.. అదే సమయంలో టాలీవుడ్ నుండి పిలుపు రావడంతో తెలుగులో సవ్యసాచి అనే సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో వెంటనే మిస్టర్ మజ్ను సినిమాలో కూడా నటించి పూరి జగన్నాద్ దృష్టిలో పడింది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఆమెకు ఛాన్స్ ఇచ్చాడు. ఇస్మార్ట్ సక్సెస్ దక్కడంతో ప్రస్తుతం ఈ అమ్మడు తెలుగులో ఒకటి తమిళంలో ఒక సినిమాను చేస్తోంది. త్వరలో మరో రెండు సినిమాలను కూడా చేసే అవకాశం ఉందంటున్నారు. నెట్టింట ఎప్పుడు కూడా తన హాట్ ఫొటోలను షేర్ చేస్తూ ఫాలోవర్స్ కు కన్నుల విందు చేస్తూనే ఉండే నిధి అగర్వాల్ ఎప్పటికప్పుడు అందాల నిధి అనిపించుకుంటూనే ఉంటుంది. తాజాగా మరోసారి తన అందాల ప్రదర్శణతో నిధి అగర్వాల్ నెట్టింట చర్చనీయాంశం అయ్యింది. హెవీ డిజైన్డ్ గౌన్ ను ధరించిన నిధి అగర్వాల్ ను టాప్ యాంగిల్ నుండి తీసిన ఈ ఫొటో ఆకట్టుకుంటుంది. క్లీవిజ్ షో తో పాటు అమ్మడి కాళ్ల అందంను చూపిస్తూ చాలా క్రియేటివిటీగా ఉన్న ఈ ఫొటో నిధి నిజంగానే అందాల నిధి అంటూ చెబుతోందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# పవన్ కి బర్త్ డే విషెష్ తెలిపిన చిరు !



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్.. ఓ ప్రభంజనం. ఇండస్ట్రీలో హిట్స్ ఫ్లాప్ లు ఒక నటుడు స్థాయిని పెంచాలో తగ్గించాలో డిసైడ్ చేయడం మామూలే కానీ వాటితో సంబంధం లేకుండా ఎదిగిన ఏకైక స్టార్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. మెగాస్టార్ తమ్ముడిగా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి ఓ వ్యక్తి నుంచి ఈ స్థాయికి ఎదిగారు పవన్.. నేడు పవన్ కళ్యాణ్ తన 49వ పుట్టినరోజు జరుపుకుంటున్నాడు. దీనితో అభిమానులు సోషల్ మీడియాలో పవన్ కి బర్త్ డే విషెష్ తెలుపుతున్నారు. వేడుక జరుపుకుంటోన్న నేపథ్యంలో ఆయనకు మెగాస్టార్ చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. తనువులు వేరైనా లక్ష్యం ఒక్కటే. మార్గాలు వేరైనా గమ్యం ఒక్కటే. తన గుండెచప్పుడు ఎప్పుడు జనమే. తన ఆశయం ఎల్లప్పుడూ జనహితమే. జనసేనానికి పుట్టినరోజు శుభాకాంక్షలు". కళ్యాణ్ బాబు అంటూ చిరంజీవి పవన్ కళ్యాణ్ కు ట్విట్టర్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ దాదా జిందాబాద్ లోని ఓ ఫోటోను షేర్ చేశారు. అలాగే చిత్తూర్ లో పవన్ బర్త్ డే బ్యానర్ కడుతూ విద్యుత్ షాక్ తో ముగ్గురు మరణించటం గుండెను కలిచివేసిందని వారి కుటుంబాలకి నా ప్రగాఢ సానుభూతి. అభిమానులు ప్రాణప్రదంగా ప్రేమిస్తారని తెలుసు. కానీ మీ ప్రాణం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. మీ కుటుంబానికి మీరే సర్వస్వ%శీ%.. అంటూ చిత్తూర్ లో జరిగిన సంఘటన గురించి ట్వీట్ చేసారు. కాగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు మహేశ్ బాబుతో పాటు పలువురు టాలీవుడ్ ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్లు చేశారు. ఇక అది అలా ఉంటే పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా 'వకీల్ సాబ్' సినిమా నుంచి చిత్రబృందం మోషన్ పోస్టర్ను విడుదల చేసింది. సత్యమేవ జయతే అంటూ సాగుతూ.. గాంధీజీ ఫోటోతో ప్రారంభమైన ఈ మోషన్ పోస్టర్లో వకీల్ పాత్రలో పవన్ కళ్యాన్ నల్లకోటు చేతిలో న్యాయ శాస్త్ర పుస్తకం మరో చేతిలో కర్ర పట్టుకుని కనపడుతున్నాడు. లాయర్ లుక్లో పవన్ కళ్యాణ్ సూపర్ స్టైలిష్ కనబడుతూ.. బేస్ బాల్ బాట్ పట్టుకుని అదరగొట్టాడు. ఈ సినిమా హిందీ సినిమా పింక్కు రీమేక్గా వస్తోంది.

# స్టైలిష్ డైరెక్టర్‌తో పవర్ స్టార్...!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ – స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి కాంబినేషన్ లో ఓ సినిమా రాబోతోందని గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. నేడు పవన్ కళ్యాణ్ బర్త్ డే సందర్భంగా ఆ వార్తలను నిజం చేస్తూ మేకర్స్ పవన్ – సురేందర్ రెడ్డి కాంబోలో సినిమా అనౌన్స్ చేశారు. పవర్ స్టార్ కి బర్త్ డే విషెస్ తెలుపుతూ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ చిత్రాన్ని ఎస్సార్టీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై రామ్ తాళ్లూరి నిర్మించనున్నారు. ఈ చిత్రానికి వక్కంతం వంశీ స్టోరీ అందిస్తున్నారని తెలుస్తోంది. ఇప్పటికే మూడు సినిమాలు అనౌన్స్ చేసిన పవన్ కళ్యాణ్ ఈ ప్రాజెక్ట్ ని ఎప్పుడు సెట్స్ మీదకు తీసుకెళ్తాడనేది తెలియాల్సి ఉంది. ఎందుకంటే ఈ పోస్టర్ లో పవన్ కెరీర్లో ఇది ఎన్నో సినిమాగా రాబోతుందో ప్రకటించలేదు. కాగా పవన్ కళ్యాణ్ ప్రస్తుతం వేణు శ్రీరామ్ దర్శకత్వంలో 'వకీల్ సాబ్' సినిమాని కంప్లీట్ చేసే పనిలో ఉన్నాడు. ఈ సినిమా సెట్స్ పై ఉండగానే క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఓ సినిమా.. హరీష్ శంకర్ డైరెక్షన్ లో ఓ సినిమా ప్రకటించాడు పవన్ కళ్యాణ్. వీటిలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించే పవన్ – హరీష్ ప్రాజెక్ట్ పవర్ స్టార్ కెరీర్లో 28వ చిత్రమని అధికారికంగా ప్రకటించారు. అయితే ఇప్పుడు రామ్ తాళ్లూరి నిర్మించే సినిమా 'వకీల్ సాబ్' పూర్తయిన వెంటనే సెట్స్ మీదకు వెళ్లనుందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. దీంతో క్రిష్ సినిమాని హోల్డ్ లో పెడతారా లేదా హరీష్ శంకర్ ప్రాజెక్ట్ ని హోల్డ్ లో పెడతారా అనేది తెలియాల్సి ఉంది. మరోవైపు ఈ రెండు ప్రాజెక్ట్స్ కి సంబంధించిన అప్డేట్స్ నేడు పవన్ బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ అప్డేట్స్ వస్తే పవన్ కళ్యాణ్ – సురేందర్ రెడ్డి కాంబోలో రాబోయే సినిమాపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# అసలు ముద్దే పెట్టుకోలేదు



తెరపై అందచందాలతో పాటు, అభినయాన్ని చక్కగా ఒలికించే ముద్దుగుమ్మ కాజల్. 50కి పైగా సినిమాల్లో నటించిన కాజల్ లిప్‌లాక్ సన్నివేశాలతోనూ ప్రేక్షకుల్ని మురిపించింది. కాజల్ లిప్‌లాక్ అందుకున్న వాళ్లలో తమిళ స్టార్ హీరో సూర్య ఒకరు. వీళ్లిద్దరూ కలిసి కె.వి.ఆనంద్ దర్శకత్వంలో 'బ్రదర్స్' అనే చిత్రంలో నటించిన సంగతి తెలిసిందే. సూర్య ద్విపాత్రాభినయం చేసిన ఈ చిత్రానికి అటు తమిళ్‌లో ఇటు తెలుగులో ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కింది. ఈ సినిమాలో సూర్యకు కాజల్‌కు మధ్య థియేటర్లో ఓ చక్కటి లిప్‌లాక్ సీన్ వస్తుంది. అయితే ఈ సన్నివేశానికి సంబంధించి ఓ ఆసక్తికర విషయాన్ని తాజాగా బయటపెట్టింది కాజల్. నిజానికి ఆ సన్నివేశంలో కాజల్‌ను సూర్య అసలు ముద్దే పెట్టుకోలేదట. అది గ్రాఫిక్స్‌తో చూపించిన లిప్‌లాక్ అట. "ఆ సీన్ చేసే సమయానికి సూర్యకు కానీ, నాకు కానీ అలా ముద్దు పెట్టుకోవాలని లేదు. ముఖ్యంగా సూర్య చాలా ఇబ్బందిగా ఫీల్ అయ్యారు. ఆ సీన్ సినిమానికి చాలా ముఖ్యమైనది. అందుకే ఆనంద్ మా ఇద్దరి మధ్య ఆ సీన్ ఓ గమ్మత్తైన పద్ధతిలో తెరకెక్కించారు. బ్లూ మ్యాట్ ముందు సూర్యను కుర్చీలో కూర్చోపెట్టి పక్కకు తిరిగి ఓ గ్లాస్‌పై ముద్దుపెట్టించి దాన్ని చిత్రీకరించారు. తర్వాత నాకు ఎదురుగా బ్లూమ్యాట్‌తో తయారు చేసిన ఓ బొమ్మను పెట్టి దానికి ముద్దు పెట్టించారు. అలా మా రెండు సీన్లను గ్రాఫిక్స్‌లో ఒక్కటి చేసి లిప్‌లాక్‌లా చూపించారు. థియేటర్లో ఆ సీన్ చూసిన ప్రతిఒక్కరూ ఇది గ్రాఫిక్స్ అని చెప్తే నమ్మలేరు. అంత సహజంగా ఆ సన్నివేశాన్ని తెరపై ఆవిష్కరించారు దర్శకుడు ఆనంద్" అంటూ నాటి లిప్‌లాక్ సీన్ రహస్యాన్ని లీక్ చేసింది చందమామ.

# లావణ్య సాంగ్ అదుర్స్..

మణిరత్నం దర్శకత్వంలో అరవిందస్వామి-మనీషా కొయిరాలా జంటగా నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'బొంబాయి'. ఇందులోని పాటలు అందరినీ అలరించాయి. ముఖ్యంగా 'కన్నానులే కలయికలు' పాట ఎవర్‌గ్రీన్. ఆ పాటకు కథానాయిక లావణ్య త్రిపాఠి మళ్లీ ఆడిపాడారు. ఈ సందర్భంగా తీసిన వీడియోను అభిమానులతో పంచుకున్నారు. 'కేజీయఫ్' నటుడు యశ్-రాధిక పండిట్‌లకు ఇటీవల ఓ కుమారుడు జన్మించిన సంగతి తెలిసిందే. తాజాగా అతడికి 'యతర్వ్ యశ్' అని పేరు పెట్టారు. అంటే 'సంపూర్ణమైన వ్యక్తి' అని అర్థమట. ఆ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను యశ్ అభిమానులతో పంచుకున్నాడు. వినాయక నిమజ్జన వేడుకల్లో బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్ పాల్గొన్నాడు. కుటుంబ సభ్యులతో కలిసి చేసిన సందడి వీడియో షేర్ చేశారు. సాయితేజ్ హెయిర్‌స్టైల్ అంటే వరుణ్‌కు ఎంతో ఇష్టమట. చిన్నప్పుడు వీరిద్దరూ కలిసి దిగిన ఫొటోను వరుణ్ పంచుకున్నారు. ఇలా తాజాగా మన సినీ తారలు పంచుకున్న ఆసక్తికర పోస్టులు చూసేయండి.



## తిరుపతి, గుంటూరు, కడప, కర్నూలు, నెల్లూరు వార్తలు

### జనసేన ఆధ్వర్యంలో పాదయాత్ర




**నెల్లూరు, సెప్టెంబర్ 2 వార్తవళి :** రైతుల సమస్యలు పరిష్కారం చేయాలని, అలాగే ఆత్మకూరు ను ప్రత్యేక జిల్లాగా గుర్తించాలి అని డిమాండ్ చేస్తూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం ఆత్మకూరు నుండి నెల్లూరు కు పాదయాత్రను ఆ పార్టీ కార్యకర్తలు ప్రారంభిచారు. ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రాన్ని జిల్లా కేంద్రం చేయాలంటూ మరియు డివిజన్ లోని రైతాంగ సమస్యలు పరిష్కరించా లంటూ. ఆత్మకూరు జనసేన పార్టీ కన్వీనర్ నలి శెట్టి. శ్రీధర్ డిమాండ్ చేశారు ఆత్మకూరు నుండి నెల్లూరుకు పాదయాత్రగా బయల్దేరిన నాయకులు, కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు.

## గురుమోహన్‌ను ఆప్యాయంగా పలకరిస్తున్న సి యం

**బద్వేలు:** బద్వేలు టౌన్ కు చెందిన వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు సింగ సాని గురు మోహన్ నేడు దివంగత ముఖ్యమంత్రి 11 వ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని ప్రియతమ నేత రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద నివాళులర్పించిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని కలవడం జరిగింది ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి యువ నాయకుడు సింగ సాని గురు మోహన్ తో ఆప్యాయంగా పలకరిస్తూ క్షేమ సమాచారాలు తెలుసుకొని కొద్దిసేపు మాట్లాడడం జరిగింది బద్వేల్ మండలం రూరల్ నాయకుడు పోల్ రెడ్డి కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించి మాట్లాడడం జరిగింది.



# కడప విమానాశ్రయం వద్ద సీఎంకి ఘన వీడ్కోలు

**కడప, వార్తావళి, సెప్టెంబర్ 2 :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ .జగన్ మోహన్ రెడ్డి జిల్లాలో తన రెండురోజుల పర్యటనను ముగించుకుని బుధవారం కడప విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో గన్నవరం బయలుదేరి వెళ్లారు. బుధవారం ఉదయం ఇడుపులపాయలో దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న అనంతరం హెలికాప్టర్ లో ఉదయం 10.45 గంటలకు ముఖ్యమంత్రి వై.ఎస్ .జగన్ మోహన్ రెడ్డి కడప విమానాశ్రయానికి చేరుకుని, అక్కడ నుండి ప్రత్యేక విమానంలో 10.50 గంటలకు విజయవాడకు బయలుదేరి వెళ్లారు. ముఖ్యమంత్రితో పాటుతో పాటు ఆయన సతీమణి వైఎస్ భారతి, ప్రభుత్వ చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి, ముఖ్య కార్యదర్శి ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్, సహాయ వ్యక్తిగత కార్యదర్శి నాగేశ్వర రెడ్డి వున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వీడ్కోలు పలికిన వారిలో.. జిల్లా కలెక్టర్ సి.హరికిరణ్, ఎస్పీ అన్బు రాజన్ తో పాటు.. ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, మాజీ మేయర్ సురేష్ బాబు, జేసీ (సంక్షేమం) ధర్మచంద్రా రెడ్డి, కడప నగర పాలక కమీషనర్ లవన్న తదితరులు ఉన్నారు.

### డా. వైఎస్ఆర్‌కు ఘన నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్

**కడప, వార్తావళి, సెప్టెంబర్ 2 :** దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి జిల్లా కలెక్టర్ సి.హరికిరణ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బుధవారం దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి11వ వర్ధంతిని పురస్కరించుకుని నగర పరిధిలోని ఆలంఖాన్ పల్లి.. వైఎస్ఆర్ సర్కిల్ వద్ద వైఎస్ఆర్ భారీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు.. జాయింట్ కలెక్టర్ (సంక్షేమం) ధర్మ చంద్రారెడ్డి, కడప నగర పాలక కమీషనర్ లవన్న తదితరులు పాల్గొన్నారు.



### అంగన్వాడీ పధకాలపై అవగాహన

**నెల్లూరు, వార్తావళి, సెప్టెంబర్ 2 :** అంగన్వాడీ సెంటర్ లో అందించే సేవలపై అవగాహన కల్పించే నిమిత్తం బుధవారం మండల పరిధిలోని చెర్లోపల్లి, బండాగానిపల్లి అంగన్వాడీ కార్యకర్తలు అయిన పద్మావతి, సుబ్బరత్నమ్మ లు గృహ సందర్శనలు చేశారు. రెండు అంగన్వాడీ సెంటర్ల పరిధిలోని స్కూల్ పిల్లలు ఉన్న ఇళ్లకు వెళ్లి అంగన్వాడీల సేవల గురించి వివరించారు. గతంలో లే కాకుండా వైయస్సార్ సంపూర్ణ ఆరోగ్య పోషణ కింద ప్రీ స్కూల్ పిల్లలకు కూడా ప్రతిరోజు పౌష్టికాహారం అందిస్తూ అక్షరాభ్యాసం కూడా చేయించే వెసులుబాటును ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్లలో కల్పించిందని అలాగే బడిఈడు పిల్లలను దగ్గర్లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తల్లిదండ్రులు సహాయకులు ఉన్నారు



# మరో ముఖ్యమంత్రికి సోకిన కరోనా



కంటికి కనిపించని కరోనా మహమ్మారి ప్రపంచ దేశాల్లో అలజడి సృష్టిస్తుంది. సామ్యానుల నుంచి ప్రముఖుల వరకు అందరికి సోకుతూ అందరిని వణికిపోయేలా చేస్తుంది. మన దేశంలోనూ కరోనా ఉధృతి శరవేగంగా ఉంది. ఈ వైరస్ కు చిక్కకుండా ఉండేందుకు ఎంత ప్రయత్నిస్తున్నప్పటికీ అది సాధ్యపడటం లేదు. చాలా జాగ్రత్తలు తీసుకునే రాజకీయ నేతలు సినీ ప్రముఖులు ప్రజా ప్రతినిధులు సైతం ఈ వైరస్ బారినపడుతున్నారు. దీంతో కరోనా పేరు చెబితే భయపడుతున్నారు. తాజాగా గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కూడా కరోనా మహమ్మారి బారిన పడ్డారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. తనకు కరోనా పాజిటివ్ అని నిర్ధారణ అయిందని ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. అయితే తనకు కరోనా లక్షణాలు లేవు అని ప్రస్తుతం హెూం ఐసోలేషన్లో ఉంటున్నట్లు గోవా ముఖ్యమంత్రి తెలిపారు. ఇంటి నుంచే తన కార్యకలాపాలు కొనసాగిస్తానని వెల్లడించారు. ఇటీవల తనను కలిసిన వారంతా కొవిడ్ పరీక్షలు చేయించుకోవాలని సీఎం సావంత్ విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా కరోనా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రమోద్ సావంత్ కరోనా బారినపడిన నాలుగో సీఎం. ఇంతకు ముందు ముగ్గురు ముఖ్యమంత్రులకు కరోనా పాజిటివ్ వచ్చింది. కర్నాటక సీఎం బీఎస్ యడియూరప్ప మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ హరియాణా సీఎం మనోహర్ లాల్ ఖట్టర్ కు కరోనా సోకింది. వీరిలో ఇప్పటికే యడియూరప్ప శివరాజ్ సింగ్ పూర్తిగా కోలుకున్నారు.

# నిద్రపోతే.. లక్ష జీతం



ఉద్యోగం ఏదైనా కానీ.. ఎంత కమిట్ మెంట్ తో పని చేసినా.. వర్క్ ప్లేస్ లో కాసింత కునుకు తీయటాన్ని తప్పుగా.. భారీ నేరంగా పరిగణించటం తెలిసిందే. ఎవరైనా ఆఫీసుల్లో కునుకు తీస్తూ కనిపిస్తే వారి మీద చర్యలు తీసుకోవటం మామూలే. అందుకు భిన్నంగా బెంగళూరుకు చెందిన కంపెనీ ఒకటి భిన్నమైన ఆఫర్ ఒకటి ఇస్తోంది. నిద్ర పోయినందుకు భారీ జీతాన్ని ఆఫర్ చేస్తోంది. బెంగళూరుకు చెందిన వేక్ ఫిట్ అనే సంస్థ స్లీప్ ఇంటర్న్ షిప్ తో ముందుకు వచ్చింది. దీనికి ఎంపికైన వారంతా రాత్రి తొమ్మిది గంటలకు శుభ్రంగా పడుకోవాలన్నది రూల్. అలా చేస్తే లక్షజీతాన్ని ఇస్తామని చెబుతున్నారు. కాకుంటే.. బెడ్ మీదకు వెళ్లిన పది నుంచి ఇరవై నిమిషాల వ్యవధిలో నిద్రలోకి జారిపోవాలి. అలా కునుకు తీయటం.. బద్ధంగా ఉండటం అదనపు అర్హతలుగా చెబుతున్నారు. ఈ ప్రోగ్రామ్ లో ఎంపికైన వారికి బాగా నిద్రపోయేలా స్లీప్ ఎక్స్ పర్ట్స్.. న్యూట్రిషనిస్టులు.. ఇంటీరియల్ డిజైన్లు.. పిట్ నెస్ నిపుణులు పలు సూచనలు చేస్తారని చెబుతున్నారు. వీరంతా కలిసి ఎక్కువసేపు నిద్రపోయేలా చేస్తారు. ఇందుకు సంబంధించిన ప్రత్యేక వాతావరణాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ ఇంటర్న్ షిప్ కోసం గత ఏడాది 1.7లక్షల మంది దరఖాస్తు చేసుకుంటే.. అందులో 23 మందిని ఎంపిక చేశారు. అందులో 21 మంది మనోళ్లు అయితే.. ఇద్దరు విదేశీయులు. ఈసారి కూడా అంతే మందిని ఎంపిక చేస్తారిన చెబుతున్నారు. నిద్రపోయే ఉద్యోగానికి ఇంత భారీగా డబ్బులు ఇస్తానన్న మాట.. ఎన్ని లక్షల మందిని అప్లై చేస్తారో చూడాలి.

# వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి

**పాకలపాడు గ్రామములో:** వర్ధంతి సందర్భంగా మేడిశెట్టి చంటి రాజన్న అప్పలనాయుడు యాళ్ల నాయుడు మేడిశెట్టి నానాజీ పోలిరెడ్డి గోవింద్ పోలిరెడ్డి గంగరాజు మరియు వాలిఎంటర్స్ కలిసి నివాళులు అర్పించారు.

**నర్సీపట్నం మండలం:** యరకన్నపాలెం బంగారిపేటలో స్వర్గీయ డా.వై.యస్.రాజశేఖర రెడ్డి గారి విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి నివాలర్పించిన గౌరవ శాసనసభ్యులు శ్రీ పెట్ల ఉమా శంకర గణేష్ గారు

**గొలుగొండ :** మండలం అమ్మపేట గ్రామంలో ఈరోజు







వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ నాయకులు, గ్రామ వాలంటీర్లు పాల్గొని వర్ధంతి వేడుక లు విజయవంతం చేశారు.

**నర్సీపట్నం:** మండలం యరకన్నపాలెం బంగారిపేటలో స్వర్గీయ డా.వై.యస్.రాజశేఖర రెడ్డి గారి విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి నివాలర్పించిన గౌరవ శాసనసభ్యులు శ్రీ పెట్ల ఉమా శంకర గణేష్ గారు.

అల్లిపురం 32వ వార్డు అధ్యక్షులు, కార్పొరేటంలి అభ్యర్థి, మూలె రామి రెడ్డి గారి ఆధ్వర్యంలోఉదయం 10గంటలకు, వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం వార్డులోని మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది . ఈ కార్య క్రమం లో ఎస్ కె సలీం, గంధం తిరుపతి రెడ్డి,భానుమూర్తి, కొండలరావు, పట్నాల ఆనంద్ ,ఆది బాబు ,నీలి బాబు , జి ఎల్లాజీ ,తాడి రవి ,లింగారెడ్డి ,పోలిరెడ్డి అప్పల రెడ్డి ,చిట్టెమ్మ ,ఆర్ లక్ష్మి మరియు వై యస్ రాజశేఖర్ రెడ్డి గారి అభిమానులు, వైయస్, జగన్ మోహన్ రెడ్డి గారి అభిమానులు అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మోడీసార్.. 'ఆక్సిజన్' ఆపేస్తారా?



పార్లమెంట్ సమావేశాలకు వేళైంది. ఈ సమావేశాల్లో ప్రశ్నోత్తరాలను రద్దు చేస్తూ కేంద్రంలోని బీజేపీ సర్కార్ నిర్ణయం తీసుకోవడంపై ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. 'జీరో అవర్'ను అరగంటకే పరిమితం చేయడంపై దుమ్మెత్తిపోశాయి. తాజాగా ఈ వివాదంపై కాంగ్రెస్ సీనియర్ ఎంపీ శశిథరూర్ స్పందించారు. పార్లమెంట్ సమావేశాలకు ప్రశ్నోత్తరాల సమయమే 'ఆక్సిజన్ ' లాంటిదని.. దానిని నిర్వహించకపోతే ఎలా అని కాంగ్రెస్ ఎంపీ థరూర్ ట్విట్టర్ లో మండిపడ్డారు. కేంద్రం కరోనా పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విమర్శించారు. ప్రశ్నోత్తరాలను రద్దు చేయడం దారుణమన్నారు. ప్రశ్నోత్తరాలను రద్దు చేస్తే విపక్షాల గొంతునొక్కినట్టేనని కాంగ్రెస్ నేత రాజీవ్ శుక్లా మండిపడ్డారు. ఇక మహమ్మారి మాటున ప్రజాస్వామ్యాన్ని బీజేపీ హత్య చేస్తోందని తృణమూల్ఎంపీ డేరెక్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 1950 నుంచి ఇలా జరగలేదని నిప్పులు చెరిగారు.

## పంచాయతనం అంటే ఏమిటి?



'ఆయతన' మంటే ఆకారం. 'పంచాయతన'మనగా అయిదు ఆకారాలు గల పరమాత్మ. పేరు పంచాతనుడు. ఆయన పూజ పంచాయతన పూజ. ఈ పూజలో శివ, విష్ణు, దేవి, గణపతి, సూర్య ఆకారాలలో పరమాత్మను ఒకేసారి అర్చన చేస్తారు.ఈ ఐదు ఆకారాలు పరమాత్మ ఆకారాలే అనే జ్ఞానంతో చేసే అర్చన పంచాయతన అర్చన.ఈ ఐదు ఆకారాలే ఎందుకు తీసుకోవాలంటే లోకంలో ఈ ఐదురకాల ఆకారాల మీదనే ప్రధానంగా ప్రతి విశేషము వుంటోంది. దేవతల పేర్లు చాలా వున్నా, ఈ దేవతలకే ప్రధాన దేవతలన్న ప్రశస్తి ఉపనిషత్తులలోను, పురాణాలలోను ఏర్పడివుంది. మంత్ర శాస్త్రంలోని మంత్రాలన్నీ కూడా, ఈ ఐదు దేవతల ఆధారంగానే విభజన చేయబడి వున్నాయి. ఈ కారణాలవల్ల ఈ ఐదు దేవతలనే స్వీకరించి పంచాయతన పూజా విధానాన్ని రచించటం జరిగింది. పంచాయతనం అంటే ఏమిటి? శంకరులు ఎందుకని పంచాయతనానికి ప్రాముఖ్యాన్ని ఇచ్చారు ? తేజస్సు పృధ్వి జలము కలిసి మహాగణపతి అనుకున్నాం. దివ్యులు అంటే దేవతలు లేదా దేవుళ్ళు వీరందరూ పేర్లు వేరైనా బ్రహ్మతత్త్వమూ, పరబ్రహ్మతత్త్వమూ తెలుసుకుంటే ఉన్నది ఒక్కటేనని తెలుస్తుంది. అలా తెలుసుకోగలగాంలటే పూర్వజన్మ సుకృతమూ అనేక జన్మల సాధనా, జ్ఞానమూ, దైవకృప కావాలి ! ఇవి అందరికీ ఉండవు గనుక అందరికీ పనికి వచ్చేలా మన మూర్తి లేదా విగ్రహ పూజను పెద్దలు మనకు అందించారు. శివుడు గొప్పా?, విష్ణువు గొప్పా? లేదా అమ్మవారిని పూజించాలా? అన్న సమస్యలు అందరికీ కలుగుతూ వుంటాయిఠ. ఇలాటి సమస్యకు పరిష్కారంగా శివుడు, విష్ణువు, సూర్యుడు. గణపతి, అమ్మవారు ఈ అయిదు స్వరూపాలను ఒక్కచోట పెట్టి ఒక్కలాగ ఆరాధించే పద్ధతిని ఆదిశంకరులు మనకు అనుగ్రహించారు.


# మీ చేతుల చొక్కాను పైకి మడవండి - రాక్ బాటమ్ డేస్ తిరిగొచ్చాయి!

మీరు బ్రాండెడ్ షర్ట్‌లు కొనాలనుకుంటే, అతితక్కువ ధరకు అత్యుత్తమ బ్రాండ్లను కొనడానికి ఇప్పటి కంటే ఉత్తమ సమయం మరొకటి లేదు. బ్రాండ్ ఫ్యాక్టరీ రాక్ బాటమ్ డేస్ మీకు ఇష్టమైన హైలేండర్, రోజెన్, క్రొకోడైల్, ట్విల్స్, కూల్ కలర్స్, కలర్స్, టర్టిల్, పెపె జీన్స్, క్రిమ్‌సోనే క్లబ్, సీలియో, ది ప్రివిలేజ్ క్లబ్, బేర్ లీజర్, నైట్‌హుడ్, జాన్ మిల్లర్, బఫెలో, ఇండిగో నేషన్ మరియు లీ కూపర్ లాంటి ఫ్యాషన్ బ్రాండ్‌లపై మీకు అత్యుత్తమ ఆఫర్‌లు తీసుకొస్తోంది. అనేక రకాల షర్ట్‌లు ముందెప్పుడూ లభించనంత తక్కువ ధరకు ఇప్పుడు లభిస్తున్నాయి, అవి ఫార్మల్, క్యాజువల్, సెమి ఫార్మల్, హాఫ్-స్లీవ్ లేదా ఫుల్ స్లీవ్స్, క్లాసిక్ వైట్ షర్ట్, ఆక్స్‌ఫర్డ్ బటన్-డౌన్ షర్ట్, ప్రింటెడ్, స్ట్రైప్డ్ లేదా చెక్స్ షర్ట్ లేదా బ్యాండ్ కాలర్డ్ షర్ట్ కావచ్చు. రూ. 1699 మరియు అంతకంటే తక్కువ ధర గల షర్ట్‌లకు, కొనండి 3 కేవలం రూ. 1699కే, రూ. 1700 నుంచి రూ. 2299 ఎంఆర్‌పికి, కొనండి 2 కేవలం రూ. 1699కే మరియు రూ. 2300 కంటే ఎక్కువ ధర గల షర్ట్‌లకు, ఫ్లాట్ 50% తగ్గింపు పొందండి. మీకు ఇప్పటికంటే మెరుగైన అవకాశం మళ్ళీ లభించదు! ఆకర్షణీయమైన ఈ ఆఫర్‌లను 2 నుంచి 6 సెప్టెంబరు 2020 వరకు వినియోగించుకోండి మరియు ఎంపికచేసిన సరుకుపై మాత్రమే వర్తించే, బ్రాండ్ ఫ్యాక్టరీ రాక్ బాటమ్ డేస్ విక్రయం సమయంలో మీ వార్డ్రోబ్‌ని నింపేసుకోండి. మీరు మా స్టోర్‌కి విచ్చేసినప్పుడు సంవత్సరంలో 365 రోజులూ 20-70% తగ్గింపుతో లభించే 200ం ఒరిజినల్ బ్రాండ్స్‌తో అత్యుత్తమ ఫ్యాషన్ అన్వేషించండి! అంతే కాదు... బ్రాండ్ ఫ్యాక్టరీలో సురక్షితమైన మరియు సంతోషభరితమైన కుటుంబ షాపింగ్ అనుభవం ఆనందించండి. స్టోర్‌లో కాంటాక్టు లేకుండా షాపింగ్ చేయడానికి మీకు వీలు కల్పించే సహాయపడే షాపింగ్ మరియు నిపుణులైన సిబ్బంది ద్వారా వీడియో కాల్ అసిస్టెన్స్‌తో మీ ఇంటి నుంచే సౌకర్యవంతంగా షాపింగ్ చేయడానికి వర్చువల్ షాపింగ్ లాంటి కొత్త మరియు సురక్షితమైన మార్గాలతో, బ్రాండ్ ఫ్యాక్టరీలో మేము ఎల్లప్పుడూ సురక్షితకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తాము. మీరు చేయవలసిందల్లా 75063 13001కి మిస్డ్ కాల్ చేసి అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోవడమే.బ్రాండ్ ఫ్యాక్టరీ సిఇఒ సురేష్ సధ్వాని ఇలా అంటున్నారు, "టాప్ బ్రాండ్స్‌ని తక్కువ ధరకు మా కస్టమర్‌లకు అందించేందుకు, ప్రత్యేకించి ఈ మహమ్మారి కాలంలో తలెత్తిన ఆర్థిక సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకొని రాక్ బాటమ్ డేస్‌ని రూపొందించడమైనది. ఇంకా, మా స్టోర్స్‌లో పెంచిన సురక్షిత చర్యలు, బ్రాండ్ ఫ్యాక్టరీలో మా కస్టమర్‌లందరికీ చీకూచింతా లేని షాపింగ్ చేయవచ్చనే చాలా అవసరమైన హామీ ఇస్తాయి, ఎందుకంటే షాపింగ్‌పై మేము భారీ డిస్కౌంట్లు ఇస్తాము, కానీ సురక్షితపై ఖచ్చితంగా డిస్కౌంట్ ఉండదు!"



# విశాఖ రూరల్



నర్సీపట్నం ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా స్వర్గీయ డా.వై.యస్. రాజశేఖర రెడ్డి గారి 11వ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాలర్పించిన గౌరవ శాసనసభ్యులు శ్రీ పెట్ల ఉమా శంకర గణేష్.

**– వార్తావళి, నర్సీపట్నం**



సిహెచ్ నాగపురం గ్రామంలో ఈరోజు వైసీపీ నాయకులు యలమంచిలి రఘురామ్ పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది. వైసీపీ నాయకులు రఘురామ్ మాట్లాడుతు మా గ్రామం లో పారిశుధ్య కార్మికులు గ్రామంలో శానిటేషన్ చేస్తున్నారు అని వారు గ్రామంలో చెత్త చెదారం లేకుండా ప్రజలు అందరి కి మంచి సేవలు అందిస్తున్నారు అని తెలియ పరిచారు ఈ కార్యక్రమంలో సచివాలయం స్టేఫ్ వైసీపీ నాయకులు వాలంటీర్స్ నాయకులు పాల్గొన్నారు.

**– వార్తావళి, సిహెచ్ నాగాపురం**

## మొబైల్ ఫోన్‌ల దొంగ అరెస్ట్



**విశాఖపట్నం, పశ్చిమం, వార్తావళి, సెప్టెంబర్ 2:** అనకాపల్లి అచ్చుతురావు పేట కు చెందిన 32 సంవత్సరాల జాగరపు వెంకట రమణ అనే దొంగను అదుపులోనికి తీసుకున్నట్లు విశాఖపట్నం ఒకటవ పట్టణ క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావు మీడియా కు తెలిపారు.నిందితునినుంచి మూడు మొబైల్ ఫోన్ (ఒక ఐ ఫోన్,ఒక ఎమ్ఐ ఫోన్,ఒక వన్ ప్లస్ ఫోన్)లను స్వాధీనపరుచుకున్నట్లు చెప్పారు.వీటిని కింగ్ జార్జ్ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ల దగ్గర దొంగతనం చేసినట్లు ఉమామహేశ్వరరావు చెప్పారు.నిందితునిపై 404,405 సెక్షన్ ప్రకారం కేసు బుక్ చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు చెప్పారు.

## నిత్యావసరాలు పంపిణీ



**బుచ్చయ్యపేట, వార్తావళి, సెప్టెంబర్ 2:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 49వ జన్మదినం సందర్భంగా బుధవారం వడ్డాది కొత్తూరు 2వవార్డులో పేదలకు నిత్యావసర సరుకులను వితరణగా అందించారు.స్థానిక జనసేన ప్రతినిధి సయ్యపురెడ్డి నవీన్ వీటిని సమకూర్చగా చోడవరం నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి పి.వి.ఎస్.ఎన్.రాజు చేతులమీదుగా అందించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ అధికారంతో సంబంధం లేకుండా ప్రజలకు అండగా ఉండడమే పవనిజం అన్నారు.సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నవీన్ ని అభినందించారు. దొండా సాయి, తదితరులు పాల్గొన్నారు.



కసింకోట ఎమ్మార్వో కార్యాలయంపై ఏసీబీ అధికారులు బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ షకీలా భాను, డిఎస్పీ రంగరాజు ఆధ్వర్యంలో చేపట్టారు. అయితే మండలంలోని మీసేవ సెంటర్ల కు సంబంధించి అనుమతులు విషయంలో అందిన ఫిర్యాదు మేరకు ఈ దాడులు నిర్వ హించామని ఏసీబీ అధికారులు తెలియజేశారు. అనంతరం కార్యాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు ఈ ఘటనకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

**– వార్తావళి, కశింకోట**

## భారత తొలి వ్యాక్సిన్ మరో రికార్డ్

భారత దేశం తయారు చేస్తున్న కరోనా వ్యాక్సిన్ 'కోవ్యాక్సిన్' ప్రస్తుతం రెండో దశ మానవ పరీక్షలకు సిద్ధమైంది. మొదటి దశ ట్రయల్స్ ఇప్పటికీ కొనసాగుతున్నప్పటికీ రెండో దశ ట్రయల్స్ కూడా త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఐఎంఏ తెలిపింది. కోవ్యాక్సిన్ తీసుకున్న వారిలో యాంటీబాడీలు వృద్ధి చెందాయని.. వారి రక్త నమూనాలు సేకరించామని డాక్టర్ వెంకటరావు తెలిపారు. కోవ్యాక్సిన్ వారిలో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ కలిగించలేదని తేలింది. ట్రయల్స్ లో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ చూపని తొలి వ్యాక్సిన్ అని ఆయన తెలిపారు.

## సిపిఎస్ పించన్ విధానాన్ని రద్దు చేయాలి: పిఆర్‌టియు



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 2 :** ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రాష్ట్రంలో వెంటనే రద్దు చేసి అందరికీ పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘ నాయ కులు కోరారు ఈ మేరకు మంగళవారం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా అనకాపల్లి ఆర్డీవో సీతారామారావు, డిప్యూటీ తాసిల్దార్ వెంక ట్ కు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు నాయకులు టి ఆర్ వి మహేశ్వర్ రావు, ఎర్ర చక్రవర్తి, కాంగ్రేగుల సత్యనారాయణ, రమేష్, జి అప్పారావు, పెనుమత్స కృష్ణం రాజు, గణేష్, నాయుడు తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు రెండు లక్షల మంది సిపిఎస్ విధానంలో ఉన్నారన్నారు. వీరంతా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ఆ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతున్నారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి వీరందరికీ పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## శ్రీ నూకంభిక అమ్మవారి దర్శనాలు పునః ప్రారంభం



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 2 :** విశాఖ జిల్లా ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ నూకంభిక అమ్మవారి దర్శనాలు పునః ప్రారంభం సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న అనకాపల్లి శాసన సభ్యులు శ్రీ గుడివాడ అమర్నాద్ మరియు వై.సి.పి పార్లమెంటరి పరిశీలకులు శ్రీ దాడి రత్నాకర్‌లకు ఆలయ కార్యనిర్వాహనధికారిణి శ్రీమతి అన్నపూర్ణ మరియు ఆలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ అనకాపల్లి ప్రాంతంలో కరోనా మహమ్మారి విజృమ్భిస్తున్న తరుణంలో మహమ్మారి వైరస్ మరింత వ్యాప్తి చెందకుండా ఉండేందుకు 08-06-2020 నుండి అమ్మవారి దర్సనంను భక్తులకు అనుమతించలేదని, అమ్మవారి పూజా కార్యక్రమాలు యధావిధిగా జరిగాయన్నారు. ఇప్పుడు లాక్ డౌన్ నిభందనలను ప్రభుత్వం సడలించిన నేపథ్యంలో అమ్మవారి దర్సనాలను పునః ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. అమ్మవారి దర్సనానికి విచ్చేసే భక్తులు విధిగా మాస్క్ ధరించాలని,సామాజిక దూరం పాటించాలని, వృద్దులు, గర్భిణీ స్త్రీలు, దీర్ఘకాలిక వ్యాధులు కలిగినవారు, చిన్నపిల్లలు మరియు జ్వరం, దగ్గు లక్షణాలు ఉన్నవారు కుడా శ్రీ అమ్మవారి దర్శనమును వాయిదా వేసుకోవాలని వారు కోరారు. అమ్మవారి దర్శనం 02-09-2020 నుండి ప్రతీ రోజు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని అన్నారు.



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా విశాఖ నగర పార్టీ కార్యాలయంలో నివాళులు అర్పిస్తున్న రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి,రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస రావు,విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎంవీవీ సత్యనారాయణ అరకు పార్లమెంటు సభ్యురాలు మాదవి,ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్,నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్,సమన్వయకర్తలు మళ్ళ విజయప్రసాద్,కేకే రాజు, అక్కరమాని విజయనిర్మల,మాజీ ఎమ్మెల్యేలు కుంభారవిబాబు, తైనాలవిజయ్ కుమార్,ఎస్ఏ రెహ్మాన్, చింతలపూడివెంకటరామయ్య, తిప్పల గురుమూర్తి రెడ్డి,పంచకర్లరమేష్ బాబు, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి కోలా గురువులు,రాష్ట్ర పార్టీ కార్యదర్శి రొంగలి జగన్నాధం తదితరులు

**–వార్తావళి, విశాఖపట్నం**

## పెద్ద గాలిపటంతోపాటు ఆకాశంలోకి ఎగిరిపోయిన చిన్నారి



**తైపీ:** తైవాన్‌లో ఎంతో అట్టహాసంగా జరుగుతున్న కైట్ ఫెస్టివల్‌లో ఓ దిగ్భ్రాంతికర ఘటన చోటు చేసుకుంది. అంతా తమ గాలి పటాలను ఎగురవేసుకుంటూ ఎంతో సందడిగా ఉన్నారు. ఒక్కసారిగా ఓ పెద్ద గాలి పటానికి వేలాడుతూ ఓ మూడేళ్ల చిన్నారి ఆకాశంలో కనిపించింది. దీంతో అక్కడి వాతావరణమంతా ఉత్కంఠగా మారింది. సుమారు 100 ఫీట్ల ఎత్తులో గాలి పటంతోపాటు ఆ చిన్నారి కూడా గాలిలో వేలాడుతూ కనిపించింది. భయంతో కేకలు వేసింది. అక్కడున్నవారంతా ఆ చిన్నారిని ఎలాగైనా కాపాడాలని ప్రయత్నించారు. వెంటనే ఆ గాలిపటానికి సంబంధించిన ధారాన్ని కిందికి లాగారు. గాలి పటంతోపాటు ఆ చిన్నారి కూడా కిందికి వచ్చింది. అక్కడున్నవారంతా ఆమెను కిందపడకుండా పట్టుకున్నారు. కాగా, ఆ చిన్నారిని 'లిన్'గా గుర్తించారు. ఈ ఘటనలో ఆమెకు చిన్న చిన్నగాయాలయ్యాయి. తైవాన్ ఈశాన్యంలోని హ్సిన్చు నగరంలో జరిగిన గాలి పటాల ఫెస్టివల్‌లో చోటు చేసుకుంది.

## స్వర్ణ ప్యాలెస్ ఉదంతంపై ఏపీ సర్కారు కీలక నిర్ణయం



**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 2 :** కీలక పరిణామం చోటు చేసుకుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన బెజవాడ స్వర్ణ ప్యాలెస్ లో చోటు చేసుకున్న అగ్నిప్రమాదంలో తొమ్మిది మంది మరణించటంతో పాటు.. పలువురు గాయపడటం తెలిసిందే. ఈ ఉదంతాన్ని ఏపీ సర్కారు సీరియస్ గా తీసుకుంది. అదే సమయంలో బాధితులకు భారీ పరిహారాన్ని ప్రకటించటంతో పాటు.. గాయపడిన వారికి వైద్యసాయాన్ని చేపట్టింది. అదే సమయంలో.. నిర్లక్ష్యంతో వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకునే విషయంలో వెనకడుగు వేయకుండా వ్యవహరిస్తోంది. ఈ ఘటనకు నిర్లక్ష్యం.. అలక్ష్యం కారణంగా అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఫైర్ యాక్సిడెంట్ కు కారణమైన రమేశ్ ఆసుపత్రుల ఎండీపై చర్యలకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిపై రమేశ్ ఆసుపత్రి ఎండీతో పాటు.. ఆసుపత్రి ఛైర్మన్ లు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఏపీ ప్రభుత్వ నిర్ణయాలపై చర్యలు తీసుకోవద్దని కోరారు. వీరి చేసుకున్న వినతిపై హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు పేర్కొంది. అంతేకాదు.. కరోనా కేర్ సెంటర్ కు అనుమతి ఇచ్చిన అధికారుల్ని హైకోర్టు తప్పు పట్టింది. ఈ నేపథ్యంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఏపీ సర్కారు భిన్నంగా స్పందించింది. ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించింది. ఒక ప్రమాద ఘటనలో నిర్లక్ష్యం ఉన్నట్లుగా కనిపిస్తున్న వేళ.. వారిపై చర్యల విషయంలో సుప్రీం నిర్ణయాన్ని పాటించాలని ఏపీ రాష్ట్ర సర్కారు భావిస్తున్నట్లుగా చెప్పాలి. మరి.. దీనిపై సుప్రీంకోర్టు ఎలా రియాక్టు అవుతుందన్నది చూడాల్సిందే.

## మహానేతకు ఘన నివాళి



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 2 :** 83వ వార్డ్ పరిధిగల వేల్పుల వీధిలో సర్వకామదాంబ పార్క్ జంక్షన్లలో యువజన విభాగం నాయకులు ఉగ్గిన అప్పారావు ఆధ్వర్యంలో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిగారికి పదకొండవ వర్ధంతి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువజన విభాగం అధ్యక్షులు జాజులరమేష్ గారు సిద్ధి లింగేశ్వర మాజీ చైర్మన్ బోండా శంకర్రావు గారు పూలమాల వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గొర్లి చిన్న, బోండా వాసు, వేల్పుల గణేష్, అమర పల్లి కృష్ణాజీ,.శ్రీరామ్మూర్తి, కోన ఉమా, డొంక సత్తిబాబు, పనసా పెద్ద సత్యనారాయణ, బుచ్చిరాజు, రౌతులపూడి రాజు, భార్గవ్, నూకరాజు, మద్దాల చలపతి, ,ముత్తా శ్రీను, కందికొండ సురేష్, వార్డు వాల్ ఎంట్రీలు, ఆర్పిలు, వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

**నివాళులర్పించిన ఎంఎల్ఏ గుడివాడ అమర్నాథ్**



జన హృదయ నేత, మహా నేత స్వర్గీయ వై.యస్.రాజశేఖరరెడ్డి గారి 11వ వర్ధంతి సందర్భంగా ఈ రోజు అనకాపల్లి పూడిమడక రోడ్డు వద్ద ఉన్న లిడా" శ్రీ వైయస్ రాజశేఖరరెడ్డి గారిలి విగ్రహానికి మన శాసన సభ్యులు శ్రీ గుడివాడ అమర్నాథ్, పార్లమెంటు పరిశీలకులు శ్రీ దాడి రత్నాకర్ గారు, నివాళు లర్పించారు.. అనంతరం సిఎం రిలీఫ్ ఫండ్ 19,70,000/- చెక్కులు ఇవ్వడం జరిగింది... ఈ కార్యక్రమానికి శ్రీ దంతులూరి దిలీప్ కుమార్ గారు, మందపాటి జానకి రామరాజు గారు, మళ్ల బుల్లిబాబు గారు, గొర్లీ సూరిబాబు, పీలా రాంబాబు, కొణతాల భాస్కర్, జజుల రమేష్, కొణతాల మురళీ కృష్ణ,. గేపురి రాజు, పి. మురళీ కృష్ణ, పార్టీనాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 2 :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా అనకాపల్లి జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మాధవ సధన్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.బీజేపీ జిల్లా అధ్యక్షులు డా. గంది సత్యనారాయణ గారు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.సుమారు 100 మంది జనసైనికులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో తాడి రామకృష్ణ,శ్రీరామ్ దాస్ గోవింద్, తాకాశి సత్యందొర,వేలం నూకరాజు,భరణికాన రాము,మంగా ఈశ్వర్,అప్పికొండ గణేష్, శ్రీకాంత్, అనకాపల్లి జనసైనికులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఇవి మోడీ సృష్టించిన విధ్వంసాలు : రాహుల్ గాంధీ!



**ఢిల్లీ:** భారత ప్రధాని నరేంద్ర మోదీపై జాతీయ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఒకప్పుడు ఆర్థిక వ్యవస్థే మన దేశానిక బలంగా ఉండేదని.. ఇప్పుడు దాన్ని బలహీనతగా మర్చేశారని విరుచుకుపడుతున్నారు. బీజేపీ సిద్ధాంతాలు మోదీ విధానాల వల్ల మన ఆర్థిక వ్యవస్థ దిగజారిందని మండిపడ్డారు. కరోనా భారత్ కు ముప్పుగా మారుతున్నా..మోదీ లైట్ గా తీసుకుంటున్నారని రాహుల్ ప్రతిరోజూ ఎదో ఒక విధంగా విమర్శలు ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. తాజాగా మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ తాజాగా ఆయన ఓ ట్వీట్ చేశారు. మోదీ ప్రయోజిత విధ్వంసాలతో దేశం సతమతమవుతున్నదని రాహుల్ తన ట్వీట్ లో ఆరోపించారు. మోదీ పాలన వల్ల దేశంలో జీడీపీ చరిత్రాత్మక స్థాయి(-23)కి దిగజారిపోయింది అన్నారు. 45 ఏళ్లలో ఎన్నడూలేనంత ఎక్కువ స్థాయికి నిరుద్యోగం పెరిగిందని రాహుల్ విమర్శించారు. సుమారు 12 కోట్ల మంది ఉద్యోగాలు కోల్పోయినట్లు చెప్పారు. అలాగే రాష్ట్రాలకు జీఎస్టీ కింద వచ్చే వాటాను కేంద్రం ఇవ్వడం లేదని ఆరోపణలు గుప్పించారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో భారత్ లో కరోనా వైరస్ కేసులు మరణాలు సంభవించినట్లు విమర్శించారు. మన సరిహద్దుల్లో ఉద్రిక్తతలు ఆక్రమణలు ఎక్కువ అయినట్లు రాహుల్ తన ట్వీట్ లో మోదీ పై ఆరోపణలు చేశారు. మొత్తంగా ఈ కరోనా కాలంలో రాహుల్ విసుర్లు పెరిగిపోతున్నాయి.

## చంద్రబాబుకు పోలీసుల నోటీసులు



**హైదరాబాద్, వార్తావళి, సెప్టెంబర్ 2 :** టీడీపీ అధినేత చంద్రబాబుకు ఏపీ పోలీసులు షాకిచ్చారు. తాజాగా ఆయనకు నోటీసులు పంపారు. చిత్తూరు జిల్లాలో ఓం ప్రతాప్ అనే యువకుడు ఆత్మహత్యకు సంబంధించి పోలీసులు ఈ నోటీసులను చంద్రబాబుకు పంపినట్టు తెలిసింది. వైసీపీ నేతల వేధింపులు తట్టుకోలేక ఓం ప్రతాప్ అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడని.. ఓం ప్రతాప్ ఆత్మహత్యకు మంత్రి పెద్దిరెడ్డి వర్గమే కారణమని టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోపించారు. ఈ మేరకు డీజీపీకి లేఖ కూడా రాశారు. ఈ క్రమంలోనే ఓం ప్రతాప్ మృతి కేసులో చంద్రబాబుకు పోలీసులు నోటీసులు పంపారు. సీఆర్పీఎస్ సెక్షన్ 91 ప్రకారం మదనపల్లె డీఎస్పీ ఈ నోటీసులు జారీ చేశారు. ఓం ప్రతాప్ మృతిపై సాక్ష్యాధారాలు ఉంటే ఇవ్వాలని సదురు నోటీసుల్లో పేర్కొన్నారు. వారంలోగా కార్యాలయానికి హాజరై ఆధారాలు ఇవ్వాలని డీఎస్పీ ఈ నోటీసుల్లో కోరారు. చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం బండకాడ ఎస్సీ కాలనీకి చెందిన ఓం ప్రతాప్ గత నెల 24న రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీనికి ముందు సీఎంపై మద్యం విధానంపై అసభ్యపదజాలంతో విమర్శిస్తూ వీడియోలో మాట్లాడాడు. ఆ వీడియో వైరల్ కాగా.. ఓం ప్రతాప్ ఆత్మహత్య చేసుకోవడం జిల్లాలో కలకలం రేపింది.

## 2030 నాటికి ఆడపిల్లలు తగ్గిపోతారట..



దేశంలో లింగవివక్ష కొనసాగుతోంది. ఆడపిల్ల అని తెలిస్తే కడుపులోనే చంపేస్తున్నారు. ఈ అబార్షన్ల వల్ల 2030 నాటికి భారత్ లో ఆడపిల్లల జననాల సంఖ్య 6.8 మిలియన్ల మేర తగ్గనున్నట్లు తాజా సర్వే వెల్లడించింది. దేశంలోనే ఉత్తరప్రదేశ్ లో పరిస్థితి దారుణంగా ఉంటుందని వివరించింది. 1970 నుంచి భారతదేశంలో లింగనిష్పత్తిలో చాలా అసమతుల్యత ఉన్నట్టు గుర్తించారు.లింగ నిర్ధారణపరీక్షలు కుటుంబాల్లో మగ శిశువులకు ప్రాధాన్యత వంటి కారణాలతో ఈ పరిస్థితి తలెత్తినట్లు వెల్లడించింది. ఈ మేరకు సౌదీ అరేబియాలోని కింగ్ అబ్దుల్లా యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫ్రాన్స్ లోని యూనివర్సిటీ డీపారిస్ పరిశోధకులు ఈ సర్వేలో తేల్చారు. 2017-2030నాటికి ఉత్తరప్రదేశ్ లో 2 మిలియన్ల ఆడ శిశువుల జననాలు ఆగిపోయే అవకాశం ఉందని సర్వేలో తేలింది. మొత్తంగా భారత్ లో ఆడపిల్లల జననాల సంఖ్య 6.8 మిలియన్ల మేర తగ్గుతుందని తేల్చారు. భవిష్యత్‌లో భారత్‌లో ఆడపిల్లలు దొరకకా మగాళ్లకు పెళ్లి కాని పరిస్థితి రావచ్చని.. కన్యాశుల్యం తిరిగి రావచ్చని సర్వే అంచనావేసింది. దీనికి కారణంగా మగబిడ్డనే కంటున్నారని.. ఆడపిల్లల పట్ల భారత్ లో వివక్ష కొనసాగుతోందని తేల్చింది.

# విశాఖపట్నం

## 21వ వార్డు వార్డు పళ్లు పంపిణీ



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 2 :** డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు 11 వర్ధంతి కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం 21 వ వార్డు వార్డు ప్రెసిడెంట్ మాణిక్యాల రావు గారు ఆధ్వర్యంలో, ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెంటపల్లి సత్యానారాయణ, పడాల శ్రీనివాస్ రెడ్డి గారు, సహదేవుడు గారు, చిన్ని గారు, యూత్ ప్రెసిడెంట్ వడ్డాది దిలీప్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్, కొన శంకర్ గారు, గౌస్ గారు, కొండమ్మ, రూప, ఎర్ణమ్మ, వైఎస్ఆర్ అభిమానులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా విశాఖనగర కాంగ్రెస్ కార్యాలయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి ఇతర ముఖ్య నాయకులు

**- వార్తావళి, విశాఖపట్నం**

## యాదార్ధ సంఘటనలతో 626'(క్రైమ్ థ్రిలర్)



**విశాఖపట్నం, తూర్పు, వార్తావళి, సెప్టెంబర్ 2:** స్థానిక కళాకారులతో యువతరానికి మంచి సందేశం ఇచ్చేవిధంగా 626'(క్రైమ్ థ్రిలర్ )లఘు చిత్రం నిర్మిస్తున్నట్లు సినియర్ జర్నలిస్ట్,రచయిత,దర్శకుడు భానుప్రకాష్ బడే తెలిపారు. మీడియా త్రి ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై భానుప్రకాష్ బడే దర్శకత్వంలో నిర్మితమవుతున్న ఈ చిత్రం ఈ రోజు ప్రారంభమైంది. ఈ సందర్భంగా భానుప్రకాష్ బడే మాట్లాడుతూ 626' (క్రైమ్ థ్రిలర్)లఘుచిత్రానికి సంబంధించిన షూటింగ్ యారాడ ,గంగవరం తదితర ప్రాంతాల్లో షూటింగ్ జరుగుతుందని తెలిపారు. యాదార్ధ సంఘటనలతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు దర్శకుడు భానుప్రకాష్ తెలిపారు. ఈ చిత్రంలో సీనియర్ జర్నలిస్ట్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ ఎం.వి.గిరి ప్రధాన పాత్రలో,హీరోగా సోమేశ్,హీరోయిన్ గా సాయిభవాని,రాజేష్,అప్పారావు తదితరులు నటిస్తున్నట్లు తెలిపారు. డిఓపి వినయ్ స్వేరో,ఎడిటింగ్:జీవన్,మ్యూజిక్ ప్రదీప్ స్టూడియో,ఎస్ఆర్ తెరపల్లి ఈ చిత్రానికి నిర్మాణసారధ్యం వహించారు.

## పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా సినిథియేటర్ కార్మికులకు నిత్యావసరాలు



**విశాఖపట్నం, ఉత్తరం, వార్తావళి, సెప్టెంబర్ 2:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా అభిమానులుగా సేవాకార్యక్రమాలు చేస్తామని విశాఖ ఉత్తరనియోజకవర్గం జనసేన నాయకులు శివప్రసాద్ రెడ్డి,సంతోష్ రెడ్డి లు తెలిపారు. ఈ రోజు విశాఖనగర పరిధిలో ఉన్న సినిథియేటర్ లలో పనిచేస్తున్న దాదాపు రెండువందల మందికి నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం చేసారు. ఈ సందర్భంగా జనసేన నాయ కులు శివప్రసాద్ రెడ్డి, సంతోష్ రెడ్డి లు మాట్లాడుతూ లాక్ డౌన్ కారణంగా సినిమా హాళు మూతబడి ఎందరో కార్మికుల జీవితాలు అస్తవ్యస్తమాయ్యాయని పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా వారందరికీ నిత్యావసరాలు అందచేస్తునట్లు చెప్పారు. థియేటర్లు ప్రారంభం అయ్యేవరకు రాష్ట్ర వ్యాప్తంగా థియేటర్ ల పై ఆధారపడ్డ సిబ్బందిని ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన తరుపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమానికి సహాయం చేసిన మెగా డిస్ట్రిబ్యూటర్ యన్ఆర్ కె రెడ్డికి జనసైనికులు కృతజ్ఞతలు తెలిపారు. శివప్రసాద్ రెడ్డి,సంతోష్ రెడ్డి ల ఆధ్వర్యంలో చేసిన కార్యక్రమానికి విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసైనికులు గోపి క్రిష్ణ, మచ్చరాజు, త్రినాధ్, సతీష్‌లు హాజరయ్యారు.

# రాష్ట్రానికే తలమానికంగా విమ్స్ ఆసుపత్రి

పార్లమెంటు సభ్యులు వి.విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 2 :** విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్) ఆసుపత్రిని రాష్ట్రానికే తలమానికంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చర్యలు చేపడుతున్నారని పార్లమెంటు సభ్యులు వి.విజయసాయిరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంటు సభ్యులు ఎమ్.వి.వి. సత్య నారాయణలతో కలసి సందర్శించారు. ఆసుపత్రిలో గల సౌకర్యాలు, వసతులు, అందిస్తున్న చికిత్స లను క్షుణ్ణంగా పరిశీలించారు. వార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తిరుపతిలోని టిమ్స్, గుంటూరులో వున్న ఎయిమ్స్ ఆసుపత్రులకు మించి అన్నిరకాల చికిత్సలు, ఆధునిక వసతులతో కూడిన ఆసుపత్రిగా తీర్చిదిద్దే లక్ష్యంతో అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. దివంగత రాజశేఖరరెడ్డి గారు ప్రారంభించిన ఈ ఆసుపత్రి తరువాతి కాలంలో అలక్ష్యం చేయబడిందని, ప్రైవేటు పరం చేసేందుకు కూడా ఆలోచన చేశారన్నారు. జగన్ ముఖ్యమంత్రి గా ప్రమాణం చేసిన తరువాత విశాఖపట్నాన్ని అభవృద్ధి చేసే క్రమంలో విమ్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు. ఇటీవలి కాలంలో కరోనా మహమ్మారిని ఎదుర్కొనేందుకు విమ్స్ సేవలు తీసుకున్నారంటే, ఆసుపత్రిని అభివృద్ధి చేసినందునే సాధ్యపడిందని పేర్కొన్నారు. విమ్స్ కు అనుబంధంగా మెడికల్ కాలేజి, ఇతర అనుబంధ సంస్థలు ఏర్పాటు చేయబడతాయన్నారు. దేశంలోనే గొప్ప వైద్య సంస్థను రూపొందించడమే ముఖ్యమంత్రి ఆశయమని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాలననుసరించి విమ్స్ ఆసుపత్రిని పరిశీలించామన్నారు. 305 పడకలు గల వార్డులు తనిఖీ చేశామని. రోగులతో మాట్లాడామని చెప్పారు. వైద్యం సంతృప్తికరంగా వుందని, మంచి ఆహారం అందిస్తున్నారని, మెరుగైన చికిత్స చేస్తున్నట్లు తెలిపారన్నారు. అధునాతన వైద్య పరికరాలు బాగున్నాయని, డాక్టర్లు, సిబ్బంది సేవలు ఆకట్టుకున్నాయన్నారు. అయితే ఆసుపత్రిలో వైద్యులు, నర్సులు, సిబ్బంది కొరత వుందన్నారు. వార్డుకు 16 పడకలు కలిగిన 12 ఐ.సి. యు. వార్డులు, 10 ఐసోలేషన్ వార్డులు, ఒక డయాలసిస్ సెంటర్ వుందని చెప్పారు. వైద్యులను, సిబ్బందిని, పారామెడికల్ సిబ్బందిని నియమించాల్సి వుందన్నారు. తక్కువ సిబ్బందితో చక్కటి చికిత్స అందజేస్తున్న డైరక్టర్ డాక్టర్ వరప్రసాద్, ఇతర సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. పిపిఈ కిట్స్ ధరించి 6 గంటలు పనిచేయడం, ఓపికతో చికిత్స చేయడం వంటి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. త్వరలోనే డాక్టర్లు, సిబ్బందిని నియమిస్తారని, మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఎం.పి. ఎమ్.వి.వి. సత్యనారాయణ, గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, జాయింట్ కలెక్టరు (అసరా) ఆర్.గోవిందరావు, కెకెరాజు, అక్కరమాని విజయ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని కాపాడండి

### మెయిల్ ద్వారా విశాఖజిల్లా కలెక్టర్‌కు సీపీఐ విజ్ఞాపణ



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 2 :** విశాఖ నగర పరిధి నరవ రెవిన్యూ పరిధిలో సత్తివానిపాలెంలో రాష్ట్ర ప్రభుత్వం 2006లో పారిశ్రామిక అవసరాలకు కేటాయించిన 42.25 ఎకరాల్లో సర్వే నెం 7/4 ఏ3డీ లో సబ్ డివిజన్ చేసి సుమారు 10 ఏకరముల భూమిని కబ్జాచేసి అక్రమంగా లే అవుట్ వేసి ప్రజలకు దర్జాగా అమ్మకాలు చేస్తున్న అంశంలో జిల్లా కలెక్టర్ గారు తక్షణమే జోక్యం చేసుకుని విచారణ జరిపించి విలువైన ఆ భూమిని కాపాడాలని సీపీఐ గ్రేటర్ విశాఖ నగర కార్యదర్శి ఎం.పైడిరాజు బుధవారం మెయిల్ ద్వారా కోరారు. విశాఖపట్నం కార్యనిర్వాహక రాజధాని ప్రకటన వెలువడిన తరువాత మరింత వేగవంతంగా నగరం చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూములను భూకబ్జాదారులు హరించేస్తున్నారని అందులో భాగంగానే ఈ భూములపై కన్నేసారని ప్రభుత్వం లో ఉన్న పెద్దలు అండదండలు లేకుండా, రెవిన్యూ అధికారులు సహాయ సహకారాలు లేకుండా ఇటువంటి వ్యవహారాలు జరగవన్న అంశాన్ని కలెక్టర్ గారు ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని విచారణ జరిపించి విలువైన ప్రభుత్వ ఆస్థిని కాపాడాలని సీపీఐ నగర కార్యదర్శి ఎం పైడిరాజు విజ్ఞప్తి చేశారు.

## శివలింగాన్ని తాకొద్దు..



**మధ్యప్రదేశ్:** సుప్రీంకోర్టు మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినీ మహాకాళేశ్వరుడి ఆలయానికి సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. గర్భగుడి లోకి భక్తుల ప్రవేశంపై నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జస్టిస్ అరుణ్ మిశ్రా నేతృత్వంలోని సుప్రీం కోర్టు ధర్మాసనం మంగళవారం (సెప్టెంబర్ 1) ఈ మేరకు తీర్పు చెప్పింది జ్యోతిర్లింగాన్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జస్టిస్ అరుణ్ మిశ్రా అన్నారు. సంప్రదాయ పూజా కార్యక్రమాల సమయంలో పూజారులు మాత్రమే శివలింగాన్ని తాకవచ్చునని.. ఇక భక్తులెవరూ జ్యోతిర్లింగాన్ని తాకడానికి వీల్లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఉజ్జయినీ ఆలయంలోని జ్యోతిర్లింగం క్షీణిస్తున్నందున గర్భగుడిలోకి భక్తుల ప్రవేశాన్ని నిషేధిస్తున్నట్లు సుప్రీం కోర్టు ధర్మాసనం పేర్కొంది.

## డా.వైయస్‌కు ఘననివాళులు అర్పించిన అరకు కాంగ్రెస్ నేతలు



**అరకు, వార్తావళి, సెప్టెంబర్ 2:** ప్రజాహితం కోరే ప్రజనాయకుడు డా.వైయస్ రాజశేఖరరెడ్డి అని,అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించి జన హృదయ నేతగా గొప్ప ఖ్యాతి తెచ్చుకున్నమహానేత రాజశేఖరరెడ్డి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి పాచిపెంట శాంత కుమారి అన్నారు. ఈరోజు స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి11వవర్ధంతి సందర్భంగా అరకు వేలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన అప్పటినుండి బడుగు బలహీనవర్గాల కోసం పేద ప్రజల కోసం మంచినీరు సదుపాయం,రోడ్డు సదుపాయం,ఉపాధి హామీ పథకం,పావలా వడ్డీ రుణాలు,రుణమాఫీలు,ఫీజు రీయింబర్స్మెంట్,108,ఇలా ఎన్నోసంక్షేమకార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం అందించారని శాంతకుమారి కొనియాడారు. ఈ కార్యక్రమంలో అరకు వేలి జడ్పిటిసి అభ్యర్థి బిమిడి రాధమ్మ,అరకు వేలి మండల మహిళాఅధ్యక్షురాలు నోగిలి చంద్రకళ,ధనలక్ష్మి ఇతర కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జి.వి.రవీంద్రుడుకి విద్యారత్న అవార్డు



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 2 :** ఆస్ట్రేలియాలోని అంతర్జాతీయ విద్యా ఫోరం వారు "రామకృష్ణ" పాఠశాలలో ప్రిన్సిపాలుగా పనిచేసే జి.వి.రవీంద్రుడుకి "విద్యా రత్న" బిరుదు ప్రధానం చేసారు. పాఠశాల సంచాలకులు మరియు అపుస్మా రాష్ట్ర పూర్వ అధ్యక్షులు శ్రీ ఎ.క్రిష్ణా రెడ్డి గారు ఈ విషయాన్ని తెలియజేసారు. జి.వి.రవీంద్రుడు గారు రామకృష్ణ మరియు శ్రీరామకృష్ణ పాఠశాలల ప్రిన్సిపాలుగా గత 15 సం.గా పనిచేస్తున్నారు. ఆయన అంకిత భావంతో విద్యార్థుల అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పడుతుంటారు. అంతర్జాతీయ విద్యా ఫోరం, ఆస్ట్రేలియా(న్యూ సౌత్ వాల్స్) వారు 2019-20 సంవత్సరానికి గాను "విద్యా రత్న"అవార్డును రవీంద్రుడు గారిలో దూరదృష్టి, ప్రతిభను మరియు ఉపాధ్యాయ ,విద్యార్థుల సహకార కార్యకలాపాలను గుర్తించి ఈ అవార్డును ప్రధానం చేశారు అని అంతర్జాతీయ విద్యా ఫోరం వారు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల నుండి మాత్రమే కాకుండా నగరంలోని ఉన్నత విద్యావేత్తల నుండి కూడా ప్రశంసలు అందుకున్నారు.



దివంగత ముఖ్యమంత్రి వై యెస్ రాజశేఖర్ రెడ్డి11వ వర్ధంతి సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నివాళులు అర్పిస్తున్నవిశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు,మాజీ శాసన సభ్యుడు తైనాల విజయ కుమార్,రాష్ట్ర కార్యదర్సులు రొంగలి జగన్నాధం,చొక్కాకుల వెంకట రావు తదితరులు.

**-వార్తావళి, విశాఖపట్నం**

# వైయస్‌కు ఘననివాళులు



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 2 :** మహ నేత ప్రియతమ నాయకులు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గారు 11వ వర్ధంతి సందర్భంగా సిటీ ఆఫీసుకు. విచ్చేసిన, గౌరవ రాజ్యసభ సభ్యులు, మనమంతా సాయిన్న అని. పిలుచుకునే విశాఖ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రథసారథి లివిజయసాయిరెడ్డిలి గారితో మీ, అలుపనకనకరెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35వ.వార్డు అధ్యక్షులు, కార్పొరేటర్ అభ్యర్థి. లివిజయసాయిరెడ్డిలి గారి దృష్టికి, వార్డు సమస్యలు తీసుకెళ్లడం జరిగింది, ఆ విషయంపై లివిజయసాయిలి లిరెడ్డిగారులి స్పందిస్తూ, వార్డ్ లో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా వార్డు సమస్యలపై స్పందిస్తూ ఎప్పటికప్పుడు తీర్చేవిధంగా ముందుకు వెళ్లాలని సూచించారు, ఆల్రెడీ గా గడపగడపకు వెళ్తూ జగనన్న ఆశీస్సులే కనకరెడ్డి కి తోడుగా అంటూ మొదలు పెట్టిన కార్యక్రమం యొక్క పుస్తకం చూపించడం జరిగింది, లివిజయసాయిరెడ్డిలి గారు మంచి కార్యక్రమం చేస్తున్నావ్ ఇలాగే కష్టపడి పనిచేసి వార్డ్ లో ప్రతి ఇంటికి వెళుతూ ప్రజల మన్ననలు పొందాలని అదే రేపు నీ యొక్కగెలుపుకు మార్గం వేస్తుందని సూచించారు ఆయన నాపై చూపిన నమ్మకానికి ఆయన ఇచ్చిన భరోసాకు మా ప్రియతమ నాయకులు లివిజయసాయిరెడ్డిలి గారికి పాదాభివందనాలు

## వైఎస్‌కు సంకు నివాళులు



**విశాఖపట్నం, ఉత్తరం, వార్తావళి, సెప్టెంబర్ 2:** రైతుజనబాంధవుడు, నిఖార్సైన కాంగ్రెస్ వాది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా విశాఖ కాంగ్రెస్ నగర అధ్యక్షుడు నివాళులు అర్పించారు. గాంధీ కుటుంబానికి అత్యంత విధేయుడు, అపరభగీరథుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని సంకు కొనియాడారు. రాహుల్ గాంధీ ని దేశప్రధాని చేసేవరకు విశ్రమించవద్దని కాంగ్రెస్ పార్టీశ్రేణులకు పిలుపునిచ్చిన మహానేత,మరపురాని మహామనిషి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి నగర కాంగ్రెస్ పార్టీ తరఫున ఘన నివాళి అర్పించినట్లు సంకు తెలిపారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఎప్పటికీ కాంగ్రెస్ వాది గానే ప్రజలు భావిస్తారని సంకు తెలిపారు.



36వ వార్డు రెల్లి వీధిలో వైస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 36వ వార్డు వైస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థిని కొప్పుల స్వర్ణలత గారు. 36వ వార్డు మాజీ కార్పొరేటర్.. కొప్పుల వెంకటరావు గారు. ముఖ్య అదితిగా.. రెల్లి కార్పొరేషన్ చైర్మన్.. వడ్డది మధుసూదన్ గారు.. పాల్గొన్నారు కార్యక్రమంలో భాగంగా.. చెన్నపాల్ గారు. శివ గారు.. జమిల్.. మదీన..గారు కోరుకొండ సూర్యప్రసాద్ (చిన్న) ఒదురు వేణు.. బంగారు రాజు.. అప్పల రాజు.. సత్యవతి.. శత్రు.. కార్యకర్తలు... ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**– అర్జా రాజేష్, వార్తావళి ఫోటోగ్రాఫర్, విశాఖ దక్షిణం**

Printed, Published and Owned by B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh.
Editor B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh. Email : bulusu009@gmail.com, Cell : 8500159006